
16లో...

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం



ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 29, నవంబర్ 2022 16 పేజీలు




2లో...

## నాకు రాజకీయ భిక్ష పెట్టింది

# ఎన్టిఆర్



-రాబోయే ఎన్నికలలో గెలిపిస్తామన్నందుకు ధన్యవాదాలు

-మాజీ మంత్రి తుమ్మల వెల్లడి

-తుమ్మల వెంటే ఉంటాం, తుమ్మలను గెలిపించుకుంటాం

- టిడిపి, టిఆర్ఎస్ నేతలు వెల్లడి

నేలకొండపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్తః తనకు రాజకీయ భిక్ష పెట్టింది మాజీ ముఖ్యమంత్రి ఎన్టిటి రామారావు అని, ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టిటి రామారావు హయాంలో చేపట్టిన అభివృద్ధిలో తాను భాగస్వామ్యుడయ్యే అవకాశం దక్కిందని, ఎన్టిఆర్ సాక్షిగా రాభోయే ఎన్నికలలో మీరు అందరూ నాకు మద్దతు ఇచ్చిగెలిపిస్తామన్నందుకు ధన్యవాదాలని, మీ అందరికి న్యాయం చేస్తానని మాజీ మంత్రి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టిటి రామారావు శతజయంతిని పురస్కరించుకుని



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లపై జేసీ

# సమీక్షా సమావేశం





భద్రాచలం, ప్రభాతవార్త

భద్రాచలం శ్రీసీతారావ ుచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు -2023ను పురస్కరించుకుని జనవరి 01,2023, 02.01.2023న జరిగే తెప్పోత్సవం, ముక్కోటి వైకుంఠ ద్వారదర్శనం ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజనల్ రెవెన్యూ అధికారిణి ఆర్.రత్నకళ్యాణి అధ్యక్షతన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.

2లో...

## వెంచర్ల మధ్య

# అంతర్యుద్ధం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట గుర్రాలచెర్వు రోడ్‌లో రెండు ప్రధాన లేఔట్ల మధ్యన అంత ర్యుద్ధం ముదిరిపాకాన పడుతున్నది. రూ.కోట్లు పెట్టుబడులు పెట్టిన., డెవలపర్స్ ఈ పర్యవసానంతో అవస్థలు పడుతున్నారు. సర్వే నెంబర్లు 13412, 13422 ల్లో 4 ఎకరాల విస్తీర్ణంలో (ఇది జిల్లా ఇన్‌స్పెక్టర్‌ఆఫ్ సర్వే వారి నివేదిక ప్రకారం) కొత్తగా వెంచర్ వేస్తున్నారు. 33 అడుగుల సువిశాల బిటి రహ దారులు, పక్కాడ్రెయిన్స్, ఇలా సమస్త నిబంధనలకు అనుగుణంగా దీన్ని తీర్చిది ద్దుతున్నారు. పాపిడిగూడెం రోడ్‌లో ఇంతకుముందు స్థానిక వ్యాపారి పెదమళ్ళ పుల్లారావు కూడా పట్టణంలో తొలిసారిగా., రూల్స్‌కి పూర్తి అను గుణంగా ప్లాట్లు తీశారు.

పరిష్కారం కాని కంచె పంచాయతీ

అప్రూవ్డ్ లేఔట్లలో రహదారులెక్కడ

చోద్యం చూస్తున్న గ్రామ పంచాయతి

వెంచర్లలో రహదారులేవి



2 లో..


8లో...

## అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: రోనాల్డ్‌రాస్

## గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

9వ పేజీలో...

# శ్రీనివాసరావు కుటుంబానికి చెక్కు అందజేత



ప్రభాతవార్త, రఘునాథపాలెం :ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రబోడు ఘటనలో మృతిచెందిన ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు కుటుంబానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.50లక్షల పరిహారాన్ని వారి కుటుంబానికి ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆటవీశాఖ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల డీఎఫ్ఓలు సిద్ధార్థ విక్రమ్ సింగ్, రంజిత్ నాయక్, ఎంపీపీ మాలోత్ గౌరి, తహసీల్దార్ నర్సింహారావు, ఎఫ్ఆర్ఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నాకు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్‌టిఆర్

**(మొదటి పేజీ తరువాయి..)**

టిడిపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామం నందు జరిగిన టిడిపి, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, తుమ్మల అభిమానుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో తుమ్మల నాగేశ్వరరావు పై విధంగా వ్యాఖానించారు. పాలేరు నియోజకవర్గంలో మళ్ళీ మిమ్మల్ని గెలిపించుకుంటామని ఈ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో టిడిపి, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, తుమ్మల అభిమానుల గట్టిగా నినాధాలు చేస్తూ ప్రకటించారు. తొలుత నేలకొండపలి్ల నుంచి మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామం వరకు టిడిపి, టిఆర్ఎస్ నాయకులు, తుమ్మల అభిమానులు మోటార్ సైకిళ్ళ ర్యాలీతో తరలి వచ్చారు. మద్యలో మంద్రాజుపలి్ల గ్రామం నందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ రామారావు విగ్రహంకు తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామం నందు టిఆర్ఎస్ నాయకుడు సూరపనేని రామకృష్ణ ఇంటి వద్ద జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఇచ్చిన అవకాశాల వల్లనే తాను ఇన్నాళ్ళు రాజకీయాలలో ఉన్నానని ఆయన చెప్పారు. తన కుటుంబాన్ని, అనుచరులను ప్రక్కనపెట్టి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేసానని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో రూ.15వేల కోట్లతో సీతారామ ప్రాజెక్ట్ చేపట్టానని ఆయన చెప్పారు. గోదావరి నీళ్ళు పాలేరుకు అనుసంధానం చేయాలన్నదే తన కోరిక అని ఆయన చెప్పారు. ఆకేరు, మున్నేరు, పాలేరులో నీళ్ళు ఉన్నా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాలు మెట్ట ప్రాంతాలుగా ఉన్నాయని, అందుకే ప్రత్యేకంగా భక్తరామదాసు ప్రాజెక్ట్‌ను తీసుకు వచ్చానన్నారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా రైతుల భూములకు సాగునీరు అందంచానని ఆయన చెప్పారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రూ.45 వేల కోట్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషి చేసానని ఆయన చెప్పారు. తన 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో పేదోళ్ళ కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన ఆశయమని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, మండల టిఆర్ఎస్ నాయకులు శాఖమూరి రమేష్, సూరపనేని రామకృష్ణ, వెన్నపూసల సీతారాములు, తలశిల గోపాలరావు, మైసా శంకర్, గెల్లా జగన్‌మోహన్‌రావు, కడియాల శ్రీనివాసరావు, యెనికె జానకిరామయ్య, ఏటుకూరి ప్రకాశరావు, కొమ్మూరి నరేష్, నర్రా పూర్ణ, వేగినాటి లక్ష్మీనర్స య్య, కడియాల నరేష్, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నలమాసు మల్లయ్య, తీగ వెంకటేశ్వర్లు, నూక హనుమంతరావు, మురుకొండ కిషన్‌రావు, అచ్చేశ్వరరావు, కుక్కల ఆనందరావు, కోనేరు కిశోర్, కారంగుల వీరబాబు, వంకాయల పద్మ, గండు శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు కల్సి మద్దతు తెలిపారు. తుమ్మల వెంటే ఉంటాం, తుమ్మలను గెలిపించుకుంటామని పలువురు టిడిపి, టిఆర్ఎస్ నాయకులు బహిరంగంగా ప్రకటించడం విశేషం.

# వెంచర్ల మధ్య అంతర్యుద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

దాని తరువాత గుర్రాలచెర్వు రోడ్‌లోది రెండో వెంచర్. ఈ రెండూ కూడా పట్టణానికి వన్నె తెచ్చేవే కాగా ప్రస్తుత సమస్య గుర్రాలచెర్వు రెడ్‌లోనిది. దీనికి తూర్పువైపు 2014లోనే డిటిసిపి అప్రూవ్డ్ లేఔట్ తీశారు. కాగా ఈ 1341/2, 1342/2, సర్వే నెంబర్లలోని తాజా వెంచర్‌కి ఆ తూర్పుదిక్కున ఉన్న అధికారిక ప్లాట్లమధ్యనుంచే దారి చూపాల్సి ఉంది. బ్లూప్రింట్‌లో కూడా దాన్నే పొందుపరిచారు. ఇది గతంలోనే గ్రామ పంచాయతీకి స్వాధీనపరచబడినందున..,ఆ రోడ్లలోనుంచి "అప్రోచ్" సౌకర్యం ఎలాగూ ఉండాలి. ఇది నియమం. ఐతే ఇక్కడే చిక్కొచ్చిపడిన విషయాన్ని ప్రభాతవార్త ఇదే అంశానికి సంబంధించి వారం రోజుల క్రితం కథనాన్ని అందించడం జరిగింది. సరిగ్గా ఏదైతే ఇప్పుడు రహదారిగా పంచాయతీకి స్వాధీనపరచబడిన ప్రదేశమున్నదో..,దాన్ని 2014లోనే సంకురాత్రి సుబ్బారావు అనువారు ఇళ్ళ స్థలంగా రిజిస్టర్డ్ డాక్యుమెంట్ పొందియున్నారు. ఆ హక్కుతో ఆయన ఇప్పుడు ఈరోడ్‌కి కంచె వేసి బ్లాక్ చేశారు. కొత్త రియలెస్టేట్‌కి ఈదారిలేకపోతే సంకటమే. ఇప్పటికే నిర్వాహకులు రూ.కోట్లు ఖర్చుచేశారు. అందువల్ల వారి ప్రయోజనాలూ ప్రధానమే. అలా అని ఇళ్ళ స్థలంగా రిజిస్టర్ కాబడిన ప్రదేశాన్ని ఎవరైనా బలవంతంగా తొల గించినా న్యాయపరమైన అవస్థలు తప్పేలా లేవు. ఈ స్థితిలో అశ్వారావుపేట గ్రామ పంచాయతీ అధికారుల పాత్రపైనే అందరి చూపూ. 2014లో లేఔట్‌కింద ఈ ప్రదేశాన్ని రోడ్‌గా స్వాధీనపరచబడినందున, దీనిపై పంచాయతీకి సర్వాధికారాలుంటాయని, వాటిని ప్రయోగించి కంచె తొలగించాలని, నూతన లేఔట్ నిర్వాహకులు వత్తిడి తెస్తున్నారు. తొలగిస్తే ఏ ఇబ్బందులొస్తాయోనని యంత్రాంగం సందేహిస్తున్నది. వారం రోజులు దాటినా దీనికొక పరిష్కారం లభించలేదు. ఇరు వర్గాలమధ్యన రానురానూ పంతాలు పెరుగుతు న్నాయి. ఐతే ఇక్కడో ప్రశ్నకి పంచాయతీ సమా ధానం చెప్పాల్సి ఉంటుంది. రిజిస్టర్డ్ డాక్యు మెంట్ ఉన్న ప్రదేశాన్ని 2014లో నాటి రియ లెస్టేట్ యజమాని, పంచాయతీ రోడ్‌గా ఎలా స్వాధీనపరిచారో..,ముందు చర్యలు అక్కడినుంచి మొదలెట్టాలి. రోడ్లకి రోడ్లూ ఇచ్చేసి..,దాన్ని ఇళ్ళ స్థలాల కింద ఇతరులకు విక్రయించేయడం కూడా సరికాదుకదా. ఇందుకు నాటి యజమానులనే బాధ్యులను చేయాల్సి ఉంటుంది. మరెందుకో ఈ విషయంలో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. పట్టణంలోని ప్రజలందరి దృష్టి ఇప్పుడు దీనిమీదనే ఉన్నది. పంచాయతీ వారి నిర్ణయంకోసం పట్టణమంతా ఆసక్తిగా చూస్తున్నది.

### అప్రూవ్డ్ లేఔట్స్‌లో రహదారులేవి ?

పట్టణంలో అప్రూవ్డ్ లేఔట్స్‌గా చెప్పబడుతున్న కొన్నింటిలో అసలు అంతర్గత రహదారులు ఉన్నాయో లేదో కూడా తెలియని దుస్థితి దాపురించింది. నిజానికి ఇవన్నీ అధికారికమే అయినా, డిటిసిపి అధికారులకు భారీఎత్తున ముడుపులు చెల్లించి, అసంపూర్తి కంప్లిషన్స్‌తో ఆర్డర్లు పొందినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. 33 అడుగుల వెడల్పుతో అంతర్గత రహదారులు బిటితో నిర్మించాలి. అందుకు సంబంధిత ఇంజనీర్ల పర్యవేక్షణలతో నాణ్యమైన రోడ్లు వేయాలి. అలానే సక్రమ పద్ధతిలో మురుగునీటిని పారించేందుకు కాంక్రీట్ డ్రెయన్స్, ప్రతీ ప్లాటుకీ 3ఫేజ్ విద్యుత్ సమకూర్చాలి. ఈ మౌలిక సదుపాయాలన్నీ సంపూర్ణమైన తరువాత మాత్రమే టౌన్‌ప్లానింగ్ వారు, ఫైనల్ అప్రూవల్ ఇవ్వాలి. మరి అదేమీ లేకుండా ఎక్కడిపనులు అక్కడే ఉండగా, గ్రీన్ సిగ్నల్ ఎలా ఇచ్చారో, అంతా అగమ్యగోచరం. వెంచర్లలో ఇళ్ళ నిర్మాణం వేగంగా సాగుతున్నది. ప్రజల అవసరాలు అలా ఉన్నాయి. ఐతే ఈ వినియోగదారులకు మాత్రం తీరని అన్యాయం జరుగుతున్నది. సమస్త ప్రభుత్వ అనుమతులుంటాయని ఆశపడి కొనుగోలు చేసిన వారు ఇప్పుడు నానా అవస్థలు పడుతున్నారు. పేరుకైతే 33 అడుగుల వెడల్పుతో మార్కింగ్ మాత్రం చేశారు. పక్కా రోడ్ వేయకపోవడంతో, అవన్నీ పూడుకుపోయి చూడ్డానికి 8 గజాల దారులా అన్నట్లుగా పరిస్థితి దాపురించింది. ఇళ్ళ మధ్యన సరైన మార్గమే లేకుండా పోయింది. అడిగేదిక్కు లేదు. పంచాయతీ అసలు పట్టించుకోదు. ఎవరైతే ఇలా అసంపూర్తి వెంచర్లు వేశారో, వాళ్ళని పిలిపించి, పరిస్థితిని చక్కదిద్దే అధికారం వాళ్ళకుంది. అయినా మాకెందుకీ రిస్కే అన్నట్లుగా ఉంటారు. ఇళ్ళ పన్నుల వసూళ్ళకైతే మాత్రం ఠంఛన్‌గా బయలు దేరతారు. ఇలా ఒకటి కాదు..,అధికారికి వెంచర్లలోని మరెన్నో లోపాలను ప్రభాతవార్త ఎత్తి చూపడం జరుగుతుంది. విద్యుత్ సరఫరా సమకూర్చలేదు. మరో ముఖ్యాంశం ఏమంటే..,ప్రతీ వెంచర్లో ఎన్నయితే ఇళ్ళ నిర్మాణం జరుగుతుందో, అన్ని బోర్‌వెల్సూ వేయడానికి వీలులేదు. విధిగా "హైలెవెల్ వాటర్ ట్యాంకులు" నిర్మించాలి. లేకపోతే "వాల్టా ఏక్ట్-2005" ని వయలేట్ చేసినట్లే. దీనికి సంబంధించి పూర్తి వివరాలను సుప్రీంకోర్టు తీర్పులతో సహా రేపటినుంచీ సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దకొడెపాక పాఠశాల విద్యార్థులు

**శాయంపేట, నవంబరు28 ప్రభాతవార్త :**
జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం అనురాధ తెలియచేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో ఎం.రాహుల్, సిహెచ్.రుతిక్, ఎ.జ్యోతిక అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికాయ్యరన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపట్ల పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, చంద్రయ్య, మొగిలి, ఉపాధ్యాయుల బృందంతోపాటు తోటి విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.



# లక్ష్మీదేవిపేటలో మెగా హెల్త్ క్యాంపు

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం
## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య




**వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :**
హన్మకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సోమవారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. లయన్స్ క్లబ్ మేరుగు బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరార్దులను ఆదుకోవంలో లయన్స్ క్లబ్ వారు ముందుంటారని, గత కోవిడ్ కాలంలో వారి సేవలు మరువలేనవని అన్నారు. ప్రజలకు మెరుగైన ఆర్యోగం ఇచ్చేందుకు మారుమూల ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. హెల్త్ క్యాంపులో డా. బేతి కవిత, అనంతుల అన్వేష్, డా. సాంబశివరావు, డా. రాంప్రసాద్ రెడ్డి, డా. రామకృష్ణ, ఫార్మసిస్టు అడెపు రాజేంద్ర ప్రసాద్ వైద్య సేవలు అందించారు. వైద్యులు సుమారు 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు. వెంకటాపురం మండల సామాజిక కార్యకర్త భూక్య జవహర్‌లాల్ ఆహ్వానం మేరక ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలో బాగిర్థిపేట పాఠశాల విద్యార్థి ప్రతిభ



**రేగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త**
బాగిర్థపేట ఉన్నత పాఠశాల విద్యార్థి పోరిక రాహూల్ అండర్-14 షాట్‌పుట్ విభాగంలో ఆత్యుత్తమ ప్రతిభతో ప్రథమ స్థానం సాధించి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకున్నట్లు పాటశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంభమూర్తి పేర్కోన్నాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ..చదువుతో పాటు క్రీడలో విద్యార్థిలో ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రాజు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రసేన రెడ్డి, వేల్పుల రాజు, ఒనసాక రాజయ్య, అంకం శ్రీనివాస్, సుదమల్ల మురళి, అనురాధ, గుండా రమేష్, రఘులు విద్యార్థి పోరిక రాహూల్‌ని అభినందించి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ప్రోత్స హించి అభినందించారు.

# కరాటేలో హర్షవర్ధన్ ప్రతిభ

**కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త**
మండలంలోని ధనసరి గ్రామానికి చెందిన సింగిల్‌విండో వైస్‌చైర మ్‌న్ కొం డ్రెడ్డి రవీందర్, శ్రీవాణి దంపతుల కుమారుడు హర్షవర్ధన్ మార్షల్ ఆర్ట్సలో తన ప్రతిభను ప్రదర్శించి హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన కెసిఆర్ కప్ కరాటే పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచాడు. హన్మకొండలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ అండర్-14 విభాగంలో కెసిఆర్ కప్ పోటీల్లో పాల్గొన్నట్లు రవీందర్ దంపతులు తెలిపారు. తృతీయ స్థానంలో నిలిచిన హర్షవర్ధన్‌కు నిర్వాహకులు మెడల్ బహుకరించినట్లు



## లంకపల్లి జట్పీఎస్ఎస్ పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ



పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ దారా కృష్ణారావు జన్మదినం సందర్భంగా లయన్స క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో మంగళవారం జట్పీఎస్ఎస్ లంకపల్లి పాఠశాల నందు లయన్ మందపాటి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన లంకపల్లి పాఠశాలకు రూ. 50 వేలు విలువచేసే వాటర్ ప్లాంట్‌ని వితరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్, కాపా కృష్ణారావు, దారా కృష్ణారావు, పి. అనిల్‌కుమార్, పితాని సత్యనారాయణ, కొడిమెల అప్పారావు, పాఠశాల హెచ్ఎం పి. రమేష్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు నూతన యూనిఫాంలు పంపిణి



పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ నందు విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు నూతనంగా మార్పులు చేయబడిన యూనిఫాంను మంగళవారం పెనుబల్లి మండల ఎంపిపి లక్కినేని అలైఖ్య పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించబడిన ఎన్‌సిడి కిడ్స్ అనగా మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా మందులను ఈ కిట్లో ఏఏ సమయాల్లో వేసుకోవాలో సూచిస్తూ ప్రత్యేకంగా ఉండేలాగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడవిమల్లేల సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, ఎంపిడిఓ మహాలక్ష్మి,లంకాసాగర్ వైద్యురాలు డాక్టర్ శాంతారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థుల ఆన్‌లైన్ అనుసంధానం పూర్తి



కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను మండల వనరుల కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు వారి వారి వివరాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మూడు బృందాలుగా ఏర్పడి పరిశీలించిన అనంతరం మండల వనరుల కేంద్రంలో ఆన్‌లైన్ అనుసంధానం పూర్తిచేశారు. 2023 మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే వారి వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. మంగళవారం 10 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 396 మంది 8 ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 313 మంది విద్యార్థుల వివరాలు మొత్తం మండలంలో 2023 మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో 709 మంది హాజరై విద్యార్థుల వివరాలను మంగళవారం ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మార్థ్య, సుజాత, జ్యోతి, తదితర ప్రధానోపాధ్యాయులు బృందం, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పిలు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానర్ భాస్కర్‌కు అభినందన



వైరా,నవంబర్29,ప్రభాతవార్త:

మున్సిపాలిటీలో టౌన్ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇటుకల భాస్కర్‌ను మంగళవారం వైరా శాసనసభ్యులు రాములునాయక్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ సీతారాములుతో పాటు పలువురు కౌన్సిలర్లు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ టౌన్ ప్లానర్ ఇటుకల భాస్కర్ నిబద్ధత గల అధికారి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ కమీషనర్ అనితతో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు మాదినేని సునీత, డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, గుగులోతు లక్ష్మీబాయి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుకు వైఎస్ఆర్‌టిపి నాయకులు పరామర్శ

వైరా,నవంబర్29,ప్రభాతవార్త:



ఎంఆర్‌పిఎస్ నాయకులు వైఎస్ఆర్ అభిమాని మున్సిపాలిటీ పరిధిలో సోమవరం గ్రామానికి చెందిన కాంపల్లి వెంకటేశ్వరరావును వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు పివిఎం ప్రసాద్ మంగళవారం పరామర్శించారు. కాంపల్లి వెంకటేశ్వరరావు కంటి సమస్యతో బాధపడుతూ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న అతనిని పార్టీ ప్రతినిధులతో కలిసి పివిఎం ప్రసాద్ పరామర్శించారు. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు వాకదాని శ్రీనివాస్ యాదవ్, నందిగామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీలను సందర్శించిన కోల్ అడ్వైర్ డిఎం

సత్తుపల్లి, నవంబర్ 29,ప్రభాతవార్త:

జేవీఆర్ ఓసీలోని సుశి, జీకె ఆర్ 1, 2 వ్యూ పాయింట్లను కోల్ అడ్వైజర్ డిఎన్ ప్రసాద్ కొత్తగూడెం సింగరేణి జీఎం జక్కం రమేష్‌లు మంగళవారం సదర్శించారు. ఈ సందర్భంగా ప్రొడక్షన్, ప్రొటక్టివిటీ గురించి అధికారులతో చర్చించారు. అదే విధంగా ఈపీసీ సీహెచ్‌పీలను సందర్శించి వ్యాగిన్ లోడింగ్ మరియు రవాణా గురించి సమీక్షించారు. జేవీఆర్ ఓసీకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజుకు 8 రేకుల రవాణా జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి. నర్సింహారావు, సర్వే ఆఫీసర్ కె. మధుసుధన్, ఎస్ఇ వి. కృష్ణయ్య తదిరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో అశోక్ కుమార్‌కు ప్రథమ స్దానం

వరంగల్ క్రైమ్ నవంబర్ 29 ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మామునూర్ పోలీసు శిక్షణ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి అశోక్ కుమార్ ప్రథమ స్దానంలో నిలిచారు. సోమవారం హైదరాబాద్లో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో రాష్ట్ర డీజీపీ మహేందర్రెడ్డి చేతుల మీదుగా 20 వేల నగదు రివార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని ఎస్.ఐ అందుకున్నారు.

## చలో ఢిల్లీ గోడ ప్రతుల ఆవిష్కరణ

వరంగల్ నవంబర్ 29ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభందించిన చలో డిల్లీ కరపత్రాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని డిసేంబర్ 12,13, తేదీల్లో చలో డిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని శీతాకాల పార్లమెంటు సమావేశంల్లో వర్గీకరణ బిల్లు ఆయా రాష్ట్రాలకువచ్చే విధంగా పార్లముంట్లో చట్టబద్దత కల్పిచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడిచిన ప్పటికి విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మాదిగలు బిజెపి పార్టీని గ్రామాల్లోకి రానివ్వకండా అడ్డుకుంటామని పార్లమెంటు భవనానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించిన సంఘటన సోమవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగాలపల్లి నుండి బుగ్గపాడుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్న చాప వెంకటేష్ మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం కుప్పను గమనించక ఢీ కొట్టాడు. దీంతో కిందపడ్డ అతని తలకు బలమైన దెబ్బతగలడంతో అక్కడికక్కడే మరణించాడు. ద్విచక్రవాహనంపై ఉన్న మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐఈడీ బాంబు పేలి జవాన్‌కు గాయాలు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గూసూరు బ్లాక్ పరిధిలో వెల్గంమ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్ళిన పోలీసులనే లక్ష్యంగా చేసుకుని అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఓ జవాన్ గాయపడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వెల్గం అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉనికిని పసిగట్టిన సిఆర్‌పీఎఫ్ జవాన్లు మావోయిస్టులే లక్ష్యంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసుల రాకను ముందుగానే పసిగట్టిన మావోలు ఆ ప్రాంతంలో ఐఈడీ బాంబులను అమర్చారు. కూంబింగ్ నిర్వహించే క్రమంలో ఐఈడీ బాంబుపై అనుకోకుండా కాలువేయడంతో అది ప్రమాదవశాత్తు పేలింది. ఈ ఘటనలో దీపక్‌పస్వాన్ అనే జవాన్ గాయపడ్డారు. దీంతో సహచరులు హుటాహుటిన దగ్గరలోని వైద్యశాలకు తరలించారు. ఇతను బీహార్‌వాసిగా తెలిసింది. ఆ ప్రాంతంలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

వైరా,నవంబర్29,ప్రభాతవార్త:



మిట్టపల్లి రమణ, లత పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం వారి స్నేహితుడు కొట్టూరు నుర్వీరాజశేఖర్ ప్రకృతి హరిదీక్ష వ్యవస్థాపకుల నుండి ప్రకృతి హరిత దీక్ష తీసుకొని మొక్కను నాటి ప్రకృతి మాత ఆశీర్వాదాలు కూడా తీసుకొన్నారు. మీరరు కూడా ప్రకృతి హరితదీక్షలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.

## మహిళలపై హింసను అరికట్టాలి



వైరారూరల్,నవంబర్29,ప్రభాతవార్త:

మహిళలపై హింసను అరికట్టాలని, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వైరా రూరల్ కమిటీ ఆధ్వర్యంలో రెబ్బవరం, పాలడుగు హైస్కూల్స్‌లో మహిళలపై హింసను వ్యతిరేకిసూనత సెమినార్లు జరిగాయి. ఈ సెమినార్‌లో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ మాట్లాడుతూ సమాజానికి పునాది రాయిగా ఉన్న మహిళలపై రోజురోజుకు హింస పెరుగుతుందని , చట్టాలున్న పాలకులకు ఉన్న వారికి చుట్టాలుగా మారాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హింసను ప్రేరేపించే మద్యం, డ్రగ్స్, అశ్లీల సాహిత్యాలు, ప్రభుత్వాలే పెంచి పోషిస్తున్నాయని వాటిని తక్షణం నివారించాలని ఆమె డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, అప్పుడే మహిళా సాధికారతకు బీజం పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, ఐద్వా వైరా రూరల్ మండల కార్యదర్శి షేక్ షైనా, చిన్న సత్యనారాయణ, వ్యవసాయ కారినమక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్, సిఐటియు మండల కన్వీనర్ తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## నేడు భద్రాద్రిలో రాజా శ్రీతూములక్ష్మీ నరసింహదాసు 232వ జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం శ్రీరాజా తూములక్ష్మీనరసింహదాసు 232వ జయంతి వేడుకలు వైభవోపేతంగా జరుగనున్నాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం జరిగే తంతును దేవస్థాన వైదిక కమిటీ వివరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉదయం 7.30 నిమిషాలకు శ్రీదాసు గారి చిత్రపటంతో మంగళవాయిద్య, వేదపఠన, భజన కీర్తనలతో భద్రగిరి ప్రదక్షిణం, 8.30 గంటలకు శ్రీదాసు శోభామూర్తికి ప్రత్యేక పూజ, శ్రీరామానుగ్రహ సమర్పణము, ప్రసాద వినియోగం, 9.30 గంటలకు భజనామృతం -అవధూతేంద్ర మండలి, ముత్తారం శ్రీవనం సూర్యప్రకాస్ బృందం వారిచే నిర్వహించపబడునని తెలియజేశారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు శ్రీదాసు సేవా వైభవంపై ప్రవచనము శ్రీమాన్ వి.వి.వరప్రసాద్, మధిర వారిచే, 4.40 గంటల నుండి 8.40 గంటల వరకు సంగీతోత్సవము శ్రీమాన్ వాడ్రేవు శ్రీనివాసరావు బృందం చెన్నై వారిచే నిర్వహింపబడునని తెలియజేశారు. అనంతరం 8.45 గంటలకు కృతజ్ఞతా సమర్పణము, మంగళహారతి, ప్రసాద వినియోగం ఉండునని తెలిపారు. కావున భక్తులు, సంగీతాభిమానులు విచ్చేసి పై కార్యక్రమాలలో పాల్గొని భద్రాద్రి దివ్యానుగ్రహపాత్రులై తరలించాల్సిందిగా దేవస్థాన వైదిక కమిటీ సూచించారు.

## పెద్దనల్లబెల్లి రైతువేదిక వద్ద వన్‌హెల్త్‌విజన్ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో ఉన్న రైతువేదిక వద్ద దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన పంచాయతీ ఎంప్లాయిన్‌కు సోమవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామపంచాయతీ వన్ హెల్త్ విజన్ ప్రోగ్రాంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీరేసులక్ష్మిలు పాల్గొన్నారు. అందరికి అందుబాటులో మంచి ఆరోగ్యకరమైన కార్యక్రమం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని వారు అన్నారు. చర్ల దుమ్ముగూడెం మండలంలో ప్రతి పంచాయతీ నుండి ఒక వాలంటీర్‌ను ఎన్నుకున్నారు. చర్ల, దుమ్ముగూడెం మండలాలలోని ఉన్న పంచాయతీ సర్పంచ్‌ల సహాయ సహకారాలు కూడా వన్ హెల్త్‌విజన్ ప్రోగ్రా ంకు అందించనున్నట్లు పలువురు సర్పంచ్‌లు ఈ సందర్భంగా తెలిపారు. దుమ్ముగూడెం మండల ప్రతినిధి వాగే రాజేశ్వరి, వాగే భారతి, సర్పంచ్‌లు తెల్లం వరలక్ష్మి, మిడియం జయ, సోడి జ్యోతి, జుంజురిలక్ష్మి, నూపా సుమిత్ర, బాలరాజు, వెంకటేష్, పాల్గొన్నారు.

## మచ్చా రాముడు లేని లోటు టిఆర్ఎస్ పార్టీకి తీరనిది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలం పాతమారేడుబాక గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మట్టా రాముడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. రాముడు సంస్మరణ సభకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణలు పాల్గొని రాముడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాముడు అకాల మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, టిఆర్ఎస్ పార్టీ అబివృద్ధికి కృషి చేసిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దామెర్ల శ్రీనివాసరావు, పొడియం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మజ్యోతిబాపూలే 132వ వర్ధంతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి కేవి రమణ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిబాపూలే 132వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవి రమణ మాట్లాడుతూ.. బహుజనుల ఆరాధ్యదైవం మహాత్మ జ్యోతిబాపూలే తన బాల్యం నుండే సమసమాజ స్థాపన కొరకై పోరాడారని, జీవితాంతం తన జీవిత భాగస్వామి అయిన సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యావ్యాప్తి, బలహీన వర్గాల విద్యావ్యాప్తి కొరకై, వితంతు పునఃర్వివాహం కొరకు, సతి సహగమనం రూపుమాపడం కొరకు, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని ఆయన తెలియజేశారు. పూలే దంపతులు సమాజసేవలో తరించారని, సాంఘిక దురాచారాలను రూపుమాపట కొరకై వారి జీవితాన్ని త్యాగం చేశారన్నారు. నవంబరు 28 పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా నివాళి అర్పిస్తూ ఆయన రచించినటువంటి గులాంగిరి పుస్తకములో అణిచివేయబడిన వర్గాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతిపరంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి బహుజన వర్గాలు బానిస మనస్తత్వాల నుండి బయటపడి నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారని ఈ సందర్భంగా తెలియజేశారు. మహాత్మ పూలే దంపతులు జీవితకాలంలో 52 గురుకులాలు ఏర్పాటు చేసి వితంతువులకు మహిళలకు అణగారిన అణిచివేయబడిన వర్గాల పిల్లల విద్యా వ్యాప్తి కొరకై విశేష కృషి చేశారని కొనియాడారు. నేటి యువత అంతా వారి యొక్క ఆదర్శాలను పుణికి పుచ్చుకొని తమ జీవితంలో కొంత సమయాన్ని కేటాయించి ప్రజాశ్రేయస్సు కొరకై సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అప్పుడ మాత్రమే వారి యొక్క త్యాగాలు వృధా కావన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ బూత్ కమిటీ నాయకులు బండ్ల శ్రీనివాసరావు, కేసుపాక రాజేష్, అలవాల దుర్గాప్రసాద్, కేసుపాక రాము, తోకల సత్తి, తోకల సాయి, తోకల నాని, తోకల సాయికిరణ్, కొమ్ము బన్నీ, తోకల ప్రవళిక, కేసుపాక పెంటమ్మ, కొమ్ము సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం

**-ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్**

భద్రాచలం ప్రభాతవార్త:
ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఏపీవో జనరల్, ఇతర అధికారులు వివిధ అధికారుల పనులపై వెళ్ళినందున ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరిస్తూ మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఎక్కువ శాతం పోడు భూముల సమస్యలు, భూసంబంధమైన సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల కొరకు అర్జీలు వచ్చాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకమైన రిజిస్టరులలో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏలోని వివిధ విభగాలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు వర్తింప చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
భద్రాచలం నియోజకవర్గంలో అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు వర్తింప చేయాలని సోమవారం దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాయింట్‌కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలో మొదటి విడత దళిత బంధులో నిరుపేద దళితులకు అన్యాయం జరిగిందని, సంపన్న దళితులకే దళిత బంధు వర్తింప చేశారని అని అన్నారు. మొదట విడత దళితబంధులో చెప్పులు కుట్టే చర్మకారులకు గాని, పారిశుద్ధ్య కార్మికులైన రెల్లీ కులస్తులకు గాని, బేడ బుడగజంగాలకు దళిత బంధు అందలేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలో ఉన్నత చదువులు చదివిన ఎస్సీ నిరుద్యోగులు వందలాది మంది ఉన్నారని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వ్యవసాయ కూలీలుగా ఇతర కార్మికులుగా మారి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ భద్రాచల నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో పరిశీలించి ఈ ప్రాంతంలో అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు వర్తింపచేయాలని ఈ సందర్భంగా కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చర్మకారుల సంఘం నుండి ములకలపల్లి మదారి, దళిత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ముద్దా రోహిత్, భద్రాచలం డివిజన్ దళిత విద్యార్థి సంఘం నాయకులు రాయల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
భద్రాచలం పోస్టల్ నార్త్ సబ్‌డివిజన్ ఏఎస్పీ సుచేందర్ పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు ఎంతో లాభదాయకమైన మెరుగైన సేవలు అందుతున్నాయని, పోస్టల్ శాఖ భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ ఏఎస్పీ వి.సుచేందర్ అన్నారు. సోమవారం దుమ్ముగూడెం సబ్‌పోస్టాఫీసు ఆవరణలో జరిగిన బీటీయం, ఏబీపీఎంల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. తపాలా శాఖ ద్వారా ఏజెన్సీ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా లాభదాయకంగా ఉండే సేవలు అందిస్తున్నామని, పోస్టల్ శాఖ ద్వారా గ్రామీణ తపాలా భీమా, సుకన్య, సమృద్ధి, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, పొదుపు ఖాతాలు తదితర పథకాలు ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఒక్కరు ఈ పథకాలలో చేరి లబ్ధిపొందడమే కాకుండా పోస్టల్ శాఖ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పోస్టల్ డిజిటల్ సేవలను గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి పోస్టల్ సేవలు సులభతరంగా అందిస్తున్నామని, ఈ యొక్క పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సిబ్బంది కూడా అందుకు అనుగుణంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్పీయం ఎల్.జానికిరాములు, ఎంవోలు పీ.ఆనందగోపాల్,ఎం.దుర్గాప్రసాద్, పలువురు బీపీయంలు, ఏబీపీయంలు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం కృషి చేయాలి

మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు బీజేపీ పక్షం ద్వారా కృషి చేయాలని బాగా జిల్లా బాధ్యతలు కొంచెం కృష్ణారావు ఆ పార్టీ శాసనసభ్యులు రఘునందన్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఖమ్మంలోని శ్రీశ్రీహోటల్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ పై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే శాసనసభ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ గురించి ప్రస్తావించి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా కృషి చేయాలని కోరినట్లు కుంచం తెలిపారు. కాగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో మభ్యపెడుతున్నదని ఆర్యవైశ్య కార్పొరేషన్‌తో పాటు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాన్ని ఈ సమావేశాల్లో నిలదీయనున్నట్లు ఎమ్మెల్యే రఘునందన్‌రావు తెలిపినట్లు కుంచం వెల్లడించారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారం అవార్డులు



మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :

టీఎస్ ఆర్టీసీ మధిర డిపోలో విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ఉద్యోగులను డిపో మేనేజర్ దేవదానం మంగళవారం ఘనంగా సత్కరించారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లను , ఇంధన పొదుపులో ఇందనం పొదుపు చేసిన ఉత్తమ డ్రైవర్లకు నగదు అవార్డులు అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్లు జోగేశ్వరరావు, శేషయ్య, అబ్బాస్‌మియా, బాలకృష్ణ, రాధిక, బేబీ, పీఆర్ కుమార్, బండి శ్రీను, టి పద్మావతి, ఎస్ రవి, బి లక్ష్మీనారాయణ, కె రామకృష్ణ, శ్యాంబాబు, భాస్కరరావు, నాగేశ్వరరావు, పీఎన్‌రావులకు క్యాష్ అవార్డులతో పాటు ప్రశంస పత్రాలిన డిపో మేనేజర్ దేవదానం అందజేశారు. మిగిలిన ఉద్యోగులు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి డిపో, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది, సూపర్‌వైజర్లు, సెక్యూర్టీ, సిబ్బంది, డ్రైవర్, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేని సమసమాజమే లక్ష్యం:తీన్మార్ మల్లన్న



అన్నపురెడ్డిపల్లి, నవంబరు 29, ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రంలో ప్రతి పౌరునికి మెరుగైన వైద్యం, విద్య, సత్వర న్యాయ ం, రీ కాల్ విధానాన్నిప్రవేశ పెట్టి అవినీతి లేని సమసమాజాన్ని స్థాపించటమే తన లక్ష్యమని తీన్మార్ మల్లన్న తెలిపారు. భద్రాచలం శ్రీసీతారాముల వారి సన్నిధి నుండి ప్రారంభించిన 7200 కిలోమీటర్ల మహా పాదయాత్ర మంగళవారం మండలానికి చేరింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని, కార్పోరేట్ శక్తుల చేతిలో రాష్ట్ర ప్రజలు విలవిలలాడుతున్నారని, సరైన విద్య,వైద్యం, న్యాయం అందటంలేదన్నారు. ఓట్ల ద్వారా గెలిపించిన నాయకుడు సరిగా పని చేయక పోతేమన ఓటు వెనక్కు తీసుకునే హక్కు రావాలని, అదే రీకాల్ విధానమని, అప్పుడే అవినీతికి పాల్పడాలంటే నాయకులు ఆలోచిస్తారన్నారు. కే.సి.ఆర్ నియంత పాలనను, అరాచకాలను ప్రజల ముందుకు తీసుకువచ్చిప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. మండలంలో ప్రవేశించినప్పటినుండి మల్లన్న వెంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉండటం చూసిన ప్రజలు ముక్కున వేలేసుకున్నారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం కావిడి ఉత్సవం



మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :

శ్రీ అభయ నాగేంద్రస్వామి వారి షష్టి ఉత్సవాలను మధిరలో మంగళవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉపాలయంగా ఉన్న అభయ నాగేంద్ర స్వామి షష్టి సందర్భంగా భక్తులచే ప్రత్యేక అభిషేకాలు అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన కావిడి ఉత్సవంను అభయ నాగేంద్రస్వామి ఆలయం, అమ్మవారి దేవాలయం నుండి రామాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో మేళతాళాలలతో అంగరంగ వైభవంగా కావిడి ఊరేగింపు ఉత్సవంను నిర్వహించారు. శ్రీ అభయ నాగేంద్ర స్వామి వారి ఆలయం నందు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, దాతల సహకారంతో వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం కమిటీ చైర్మన్ కపిల్వాయి జగన్మోహన్‌రావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి




మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :

విధి నిర్వహణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో అప్రమత్తంగా వ్యవహరించాలని వైరా ఏసీపీ రెహమాన్ మంగళవారం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ సర్కిల్ కార్యాలయాలను వార్షిక సందర్శనలో భాగంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా కేసులకు సంబందించి పురోగతిని చోరీ కేసులలో రికవరీల వివరాలను ఆయన పట్టణ ఎస్సై సోమసతీష్‌కుమార్‌ని అడిగి తెలుసుకున్నారు. పలు ఫైళ్లను పరిశీలించిన ఆయన కొన్ని కేసులలో తగు సూచనలను ఇచ్చారు. అదే విధంగా స్టేషన్ పరిసర ప్రాంతాలన్నీ కూడా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ.... సమాజంలో ప్రస్తుతం ఎన్నో కఠిన సవాళ్ళు ఉన్నాయని తదనుగుణంగా మనం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంట ఫ్రెండ్లీ ఫ్రెండ్లీ పోలిసింగ్‌ను అమలు చేసూనత బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. వైరా ఏసీపీతో పాటు మధిర సీఐ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి కాంగ్రెస్ రైతు ధర్నాను విజయవంతం చేయండి

మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న రైతు ధర్నాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర మండల పట్టణ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ,మిరానయల రమణగుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావ వేణు , కిసాన్ కేతు అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.... టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజవకర్గ స్థాయిలో మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలో తెలంగాణ రైతు సోదరులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి రైతు రుణమాఫీ, రైతు భీమా, పోడు భూములు, ధాన్యం, మిరప, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించుటలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరుతూ రైతు సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10:30లకు మధిర మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఈ ధర్నాను నిర్వహించినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలోని 5మండలాల రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.




## సీసీ రోడ్లకు ఎంపీపీ శంకుస్థాపన



బోనకల్, నవంబర్ 29, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రావినూతల తూర్పుతండాలో ఎంపీపీ నిదుల నుండి కేటాయించిన రూ. 4లక్షల సీసీ రోడ్డుకి మంగళవారం ఎంపీపీ కంకణాల సౌభాగ్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... ఈ తండాలో మరిన్ని సీసీ రోడ్లు రావడానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, ఎంపీటీసీ కందిమల్ల రాధ, 1వ వార్డు మెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, గ్రామకార్యదర్శి గుగులోతు పంతు, 1వ శాఖ కార్యదర్శి మంద వీరభద్రం, 2వ శాఖ కార్యదర్శి కొంగర గోపి, మాజీ ఉప సర్పంచ్ గండు సైదులు, సీపీఎం నాయకులు దొండపాటి సత్యనారాయణ, సక్ర్ అఫ్జల్, సీపీఎం మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, తండా పెద్దలు అజ్మీర హార్ల, లావూరి హుస్సెన్, అజ్మీర శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు ఆరోపణలు సరికాదు

ఎర్రుపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త :



జమలాపురం ఆలయంలో పనిచేస్తున్న అర్చకులపై ఆరోపణలు మానుకోవాలని, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల కృష్ణమోహన్‌శర్మ, మాజీ చైర్మన్ రామచంద్రమూర్తి మంగళవారం పేర్కొన్నారు. గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ.... సానదనిక ప్రజా ప్రతినిధి సర్పంచ్ మూల్పూరి స్వప్న, పత్రికల ద్వారా చేసిన వ్యాఖ్యలు అవాస్తవాలు అని, మాపై వ్యక్తిగత, కక్షలు మానుకోవాలని ఆన్నారు. ధర్మకర్తలమైన మేము కక్ష సాధింపు చర్యలకు గురి చేసేనత చట్టాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. దేవాదాయ శాఖ అదేశానుసారమే అర్చకులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అర్చకులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడులో పర్యటించిన జడ్పీ చైర్మన్ లింగాల

మధిర, నవంబర్ 29, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పర్యటించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ రుక్మిణమ్మలతో కలిసి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. మన ఊరు 6 మన బడి క్రింద నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, క్రీడా ప్రాంగణం ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెండవరోజుకు చేరిన క్రీడాపోటీలు

*పాల్వంచ, నవంబర్ 29 - (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్లు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అన్ని రకాల సొసైటీల సంబంధించిన క్రీడాకారులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని డీడీ రమాదేవి అన్నారు. మంగళవారం కిన్నెరసాని క్రీడా మైదానంలో జరుగుతున్న క్రీడలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... ఈ క్రీడలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయని, ప్రతీ క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు 14 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వరకు పాల్గొంటున్నారని అన్నారు. ఉదయం వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, జావలింగ్ త్రో, బాక్సింగ్ క్రీడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీటీడీవో కృష్ణా నాయక్, బాక్సింగ్ చీఫ్ కోచ్ ఓంకార్, శంకర్‌రావు, క్రీడల అధికారి వీరు నాయక్‌లు పాల్గొన్నారు.







# రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 29 - (ప్రభాతవార్త):*




భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, బీఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు దాదాపు మూడు సంవత్సరాలు పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారని న్యాయమూర్తి ఏ.దీప అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా స్థానిక కోర్టు వెనకాల ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహం, చుంచుపల్లి మండలంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, మునిగడప వెంకటేశ్వర్లు, ఎండీ సాధిక్‌పాషా, లీగల్ సర్వీసెస్ మెంబర్లు తోట మల్లేశ్వరరావు, మెందు రాజమల్లు, కాసాని రమేష్, లావణ్య, వార్డెన్ సునీత పాల్గొన్నారు.

# డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 29 - (ప్రభాతవార్త):* సింగరేణి డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి క్రికెట్ పుటీలు మంగళవారం రామవరం సాధన గ్రౌండ్‌లో జరిగాయి. ఈ పోటీలో కార్పొరేట్, ఏరియా జట్ల మధ్య పోటీ జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కార్పొరేట్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. ఈ జట్టులో నిరంజన్‌కుమార్ 35 పరుగులు, పవన్ 25 పరుగులు చేశారు. ఏరియా జట్టులో అర్జున్ 2 వికెట్లు, సుమన్ 2 వికెట్లు, కొత్తగూడెం ఏరియా జట్టు కెప్టెన్ సాగర్ 3 వికెట్లు, నాగమోహన్ 1 వికెట్, వినయ్ 1 వికెట్ సాధించారు. తరువాత లక్ష్య చేదనలో ఏరియా జట్టు 6 వికెట్లు కోల్పోయి 17 ఓవర్లలో 113 పరుగులు చేసి కార్పోరేట్ జట్టుపై గెలుపొందారు. స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్‌నెట్, కో ఆర్డినేటర్ రాజశేఖర్, పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా సాయిబాబా ఆలయంలో అభిషేకాలు

*పాల్వంచ, నవంబర్ 29 - (ప్రభాతవార్త):*



సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మంగళవారం పాత పాల్వంచలోని షిరిడీ సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి చిలుకూరి దినకర శాస్త్రీ ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు, గోత్రనామార్చనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ పోటీలు

*కొత్తగూడెం, నవంబర్ 29 - (ప్రభాతవార్త):*



34వ కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బుధవారం ప్రారంభం కానున్నాయని కన్వీనర్, జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, టీం మేనేజర్ల సమావేశంలో తెలియజేశారు. మొత్తం 9 టీములు పాల్గొననున్నాయని, రెండు పూల్‌గా టీములను విభజించి తలపడనున్నాయని తెలిపారు. డ్రా షీట్‌ను టీం మేనేజర్లందరికీ ఇవ్వడం జరిగింది. ముందుగా సింగరేణి జట్టు క్రీడాకారులకు జెర్సీ, షూ, ప్యాడ్‌లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, సీనియర్ పీవో గట్టు స్వామి, సుశీల్‌కుమార్, అవినాష్, సుందర్‌రాజ్, ఎంపీ పాస్‌నెట్, జాన్ వెస్లీ, అశోక్, పర్సా శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సి పాలిటీని రద్దు చేయాలి

## బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి

*మణుగూరు, (ప్రభాతవార్త), నవంబర్29:* మణుగూరు మున్సిపాలిటీని రద్దుకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రతిపాదించాలని బీజేపీ పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని స్నేహా గార్డెన్ నందు జరిగిన బీజేపీ పార్టీ ముఖ్యనాయకులు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలో పాలక వర్గం లేక సమస్యల నిలయంగా మారిందని, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మున్సిపాలిటీలో గతంలో వచ్చిన వాహనాలు పక్కన వేసి వాటిని అమ్ముకున్నట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు లింగంపల్లి రమేష్, ఈసాల వెంకటేశ్వర్లు, మేరుగు రవీంద్రనాథ్, ముత్యాల వెంకటేశ్వరరావు, మీసాల దుర్గారావు, అన్నబత్తుల వెంకన్న, భాస్కరచారి పాల్గొన్నారు.



# క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 30 మంది విద్యార్థులు ఎంపిక

*సుజాతనగర్, నవంబర్ 29 - (ప్రభాతవార్త):* మండలంలోని వేపలగడ్డలో అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వీ2 ఐటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్లు పరిటాల చంద్రశేఖర్, నరసింహారావులు, కంపెనీ ఎండీ శివరామకృష్ణలు కలిసి ప్రారంభించారు. తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లలో వివిధ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు హాజరవగా వారిలో 30 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌమ్య, కావ్యశ్రీ, కోటేశ్వరరావు, హరికృష్ణ, సురేష్, మౌనిక, మాలిని, వినోద్, నిర్మల, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# పౌరహక్కుల సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

*ములకలపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త) :*



పౌరహక్కుల సంఘం(సీఎల్‌సీ) ఉమ్మడి ఖమ్మం జిల్లా 17వ మహాసభలు డిసెంబర్ 4న సత్తుపల్లి కళాభారతి ప్రాంగణంలో జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం జిల్లా నాయకులు ఉదయ రాఘవేంద్ర, నాగేంద్రబాబు, దుర్గారెడ్డిలు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు మహాసభల సందర్భంగా ముద్రించిన వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో పౌరహక్కులకు కాపలాదారుగా ఉంటానన్న కేసీఆర్ ప్రభుత్వ పాలన నిరంకుశంగా తయారైందని, సరైన పరిహారం, పునరావాసం లేకుండానే ప్రాజెక్టులు, ఓపెన్‌కాస్ట్ బొగ్గుగనుల కోసం వేలాది ఎకరాల భూసేకరణ కొనసాగుతుందని, పోలీసు నిర్బంధంతో ప్రజల నోర్లు మూయిస్తున్నారని, అటవీహక్కుల చట్టం 2005 ప్రకారం 8 ఏళ్లుగా ఒక ఎకరాకు కూడా పట్టా ఇవ్వకుండా ఆదివాసీలపై నిర్బంధకాండ కొనసాగుతుందన్నారు. ఈ సభలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం లక్ష్మణ్, నారాయణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవి, విప్లవకుమార్‌లు పాల్గొంటారని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# రైతులకు ఈకేవైసీ

*ములకలపల్లి, నవంబర్ 29 (ప్రభాతవార్త) :* మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పీఎం కిసాన్ ఈకేవైసీ సీఎస్‌సీ ఆపరేటర్ సమక్షంలో చేయిస్తున్నట్లు ఏవో కరుణామయి మంగళవారం తెలిపారు. ఈకేవైసీ చేయించుకోని రైతులు తమ ఆధార్‌కార్డు, లింకైన ఫోన్ నెంబర్ తీసుకుని దగ్గరలోని సీఎస్‌సీ సెంటర్‌ను సంప్రదించాలని కోరారు. ఈకేవైసీ చేయని రైతుల జాబితాను అన్ని పంచాయతీ ఆఫీసుల్లో ఉంచబడిందని, రైతులు ఆ జాబితాలో పేరు ఉంటే వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.




# రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే

*పాల్వంచ, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని , పేద ప్రజల సంక్షేమమే ఆయన ధ్యేయం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్‌నగర్ (రెడ్డిగూడెం) సంగెంలలో పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులు ధాన్యం అమ్మడంలో దళారుల బారిన పడి తీవ్రంగా నష్టపోతునర్నారనే ఉద్దేశంతో



ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వరరావు, డీఎస్‌వో మల్లికార్జున్‌బాబు, డీఎం త్రినాధ్‌బాబు, డీటీఎస్ కృష్ణ, ఎంఆర్‌వో రంగా ప్రసాద్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, మాజీ జెడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పల పడిపూజ

*సుజాతనగర్, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
మండలంలోని జెండాల సెంటర్ వద్ద అయ్యప్పల పడిపూజ సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పెద్దోజి అయ్యప్పచారి స్వామి ఎంతో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిని 18 మెట్లతో రంగురంగుల విద్యుత్ దీపాలతో ఏర్పారటు చేశారు. వేద బ్రాహ్మణులు వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజా కార్యక్రమంలో బ్రహ్మాండంగా వమా అద్భుతంగా ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప ఓం నమశ్శివాయ నామస్మరణతో ప్రాంగణం అంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి మల్లికార్జున్ స్వామి, అయ్యప్ప స్వాములు చెరుకూరి రామారావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, లింగేష్, సత్యనారాయణ, సాంబశివరావు, శ్రీశైలం, కార్తీక్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

*చుంచుపల్లి, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలిదశ ఉద్యమాలు క్రియాశీలకంగా పాల్గొన్న మాజీ సింగరేణి ఉద్యోగి, తెలంగాణ ఉద్యమకారుడు కాగితపు ఎల్లయ్య (92) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. రుద్రంపూర్‌లో రాష్ట్ర సాధనలో భాగంగా ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో పాల్గొనడమే కాకుండా కేసీఆర్ ఇచ్చిన పిలుపులో తన భాగస్వామ్యాన్ని చూపాడు అని వక్తలు అన్నారు. రుద్రం పూర్‌లోని ఆయన స్వగృహంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సంకుబాపన అనుదీప్, సర్పంచ్ రాందాస్, రవి, వార్డు మెంబర్లు, టీఆర్ఎస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## ఉద్యోగార్థులతో మాట్లాడిన సీఐ

*జూలూరుపాడు, నవంబర్ 29 - ప్రభాతవార్త:*



పోలీస్ ఉద్యోగార్థులతో ఈ నెల 8వ తేదీ నుంచి దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభం కానుండటంతో జూలూరుపాడులో ఏర్పాటు చేసిన మైదా నాన్ని జూలూరుపాడు సీఐ వసంతకుమార్ ఉదయం సందర్శించారు. వారికి సాధనలో పలు సూచనలు చేశారు. ఎంపికలు పారదర్శకంగా జరుగు తాయ ని, దళారులను నమ్మి మోసపోవద్దని, అభ్యర్థులకు సూచించారు. ఈవెంట్స్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు.

## కాలయాపన చేయడం సరికాదు

**- నల్లబ్యాడ్జీలు నిరసన**

*కొత్తగూడెం, నవంబర్ 29 - ప్రభాతవార్త:*



11వ వేజ్‌బోర్డు ప్రకటనలో కాలయాపన చేయడం సరికాదని, జాతీయ కార్మిక సంఘాలు సరైన నిర్ణయం తీసుకోవాలని టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి అన్నారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధినాయకత్వం వెంకట్రావ్, రాజిరెడ్డి, కెంగెర్ల మల్లయ్యలు ఇచ్చిన పిలుపు మేరకు కార్పోరేట్‌లోని ఎస్అండ్‌పీసీ, సివిల్, మెయిన్ వర్క్‌షాప్, సెంట్రల్ వర్క్‌షాప్, హెడ్డాఫీస్, మెయిన్ ఆస్పత్రి, ఎపిక్ సెంటర్ తదితర విభాగాల్లో నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జేబీ మోహన్, తిరుపతిరావు, మధుసూధన్‌రావు, జే.శ్రీనివాస్, వలస కుమార్, శంకర్, కిరణ్, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్‌రావు, మీసాల శ్రీనివాస్, సలీం, లక్ష్మణ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎడవల్లి విరాళం

*చుంచుపల్లి, నవంబర్ 29 - ప్రభాతవార్త:*



మండలంలోని 7 ఇంక్లైన్ ఏరియాలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో విరాళం అందించారు. ప్రత్యేక పూజలు చేసిన తరువాత గుడి నిర్మాణం నిమిత్తం ఆలయ కమిటీ సభ్యులకు ఎడవల్లి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. మాల ధరించిన స్వాములకు అన్నదానం చేశారు. రాయల శాంతయ్య, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణ, కాలం నాగభూషణం, ఫక్రుద్దీన్, భూక్యా శ్రీనివాస్, శ్రీధర్, బొక్క వెంకటేశ్వర్లు, రాంమోహన్, రమేష్, విష్ణు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## గనులు, ఓసీలు, డిపార్ట్‌మెంట్‌లలో నల్లబ్యాడ్జీలతో నిరసన

*కొత్తగూడెం, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
11వ వేజ్ బోర్డు కాలపరిమితి నిండి 18 నెలలు గడిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జాతీయ కార్మిక సంఘాలు తీరుమార్చుకోవాలని, ఈసారి అయినా న్యాయం జరిగేలా చూడాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎన్నికలపై ఉన్న శ్రద్ధ కనరీసం ఉద్యోగులపై ఉంటే 18 నెలల ఐఆర్‌ను వెంటనే చెల్లించేలా తోడ్పడాలని, కార్మికుల శ్రేయస్సు పైన దృష్టి ఉంటే సేమస్య పరిష్కరించడంలో దృష్టి పెట్టుకొని ముందుకు సాగాలని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా ఏదో సాధించామని గొప్పలు చెప్పడం మాని, కనీసం బుధవారం జరగబోయే వేజ్‌బోర్డు మీటింగ్‌లో మెరుగైన వేజ్ బోర్డును సాధించాని డిమాండ్ చేరశారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, నాగరాజు, సత్తార్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులపై బైండోవర్ సరైన పద్ధతి కాదు

*చంద్రుగొండ, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
2005 పూర్వ నుంచి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పోడు రైతులపై, పోడు దారులకు మద్దతుగా నిలిచిన ఉద్యమకారులపై అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రుగొండ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ హత్యను ఉద్యమ సీపీఐ పార్టీగా మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యలతో, దాడులతో ఉద్యమాన్ని కొనసాగించలేరని, శాంతియుత వాతావరణంలో తమ ఉద్యమాన్ని కొనసాగించి తమ హక్కులను కాపాడుకోవాలి తప్పితే ఇలాంటి హత్యలతో హక్కుల్ని పొందలేరన్నారు. పోడు సాగుదారులపై పార్టీ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



## జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషనర్లు కల్పించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, నవంబర్ 29 - ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సి నర అవసరం ఎంతైనా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ పేరుతో7 శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. 53 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వారికి ఎలా న్యాయం జరిగినట్లు అని ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషనర్లకు వ్యతిరేకంగా కాదని, జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్‌కుమార్, ఆకుతోట పవన్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.






# ఆర్టీసీ కార్మిక సంఘాల కార్యక్రమాలను అనుమతించాలి

**-కార్మికులపై పనిభారాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించాలి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

తెలంగాణ ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా విధించిన ఆంక్షలు రద్దు చేయాలని కార్మిక సంఘాల కార్యక్రమాలు నిర్వహణకు అనుమతిఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజయన్ కార్యదర్శి లింగమూర్తి డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ భద్రాచలం డిపో 5వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. కిలోమీటర్ల సంఖ్యను పెంచి కార్మికులపై తీవ్రమైన పని భారాన్ని పెంచుతున్నారని మానసిక ఒత్తిడి పెరిగే అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళే అవకాశం లేకుండా ఆంక్షలు విధించడం ప్రభుత్వమే రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక హక్కుల్ని కాలురాయడం కిందకు



వస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం బకాయిపడిన 850కోట్ల సీసీఎస్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పట్టుదలతో పోరాడాలని సమస్య పరిష్కారానికి పోరాటమే మార్గమని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వెహికల్ చట్టం ప్రజా రవాణా వ్యవస్థకు ఉరితాడు లాంటిదని పేర్కొన్నారు. మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతాయని ఆ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మతం ప్రాతిపదికన కార్మిక వర్గ ఐక్యతను బిజెపీ ప్రభుత్వం ముక్కలు చేయాలని చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రకృతి వనరులను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్న బిజెపీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలపై ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ మహాసభలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సీనియర్ నేత ఎం.ఎన్.రెడ్డి, రీజియన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడారు. డిపో కమిటీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన వహించగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ వెంకట రామారావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ సీనియర్ నాయకులు ఎం.వీ.ఎస్.నారాయణ, ముత్యయ్య, డిపో కార్యదర్శి ప్రతాప్, నాయకులు, కేకే ప్రసాద్, డీఎస్‌రావు, బాలకృష్ణ, నాగమణి, కవిత, దుర్గాచారి, బంగారు రాజు, రామరాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులతోమాట్లాడుతూ .. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కు కలిగి ఉండాలని వచ్చే జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు పొందేందుకు ఫారం -6 పూర్తి చేసి దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యత వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఆర్.ఐ ఆదినారాయణ, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న యువకులు

**-నిరుద్యోగులకు ఉద్యోగ భృతి వెంటనే చెల్లించాలి : బీజేవైఎం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుతాన్ని యువకులు, నిరుద్యోగులు, పోరాడి, బలిదానాలతో సాధించుకోగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యమ నియమకాలు జరపలేదని, ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగు లందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిజెవైఎం మండల కమిటీ పేర్కొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి



చెల్లిస్తామని హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నియామకాల జాప్యం వల్ల నిరుద్యోగులు, విద్యార్థులు కోచింగ్ సెంటర్‌లలో, ప్రైవేటు హాస్టల్‌లో ఫీజులు కట్టలేక తీవ్రమైన అవస్థలు పడుతున్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. బిజెవైఎం మండల అధ్యక్షులు అన్నం హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్, ప్రధాన కార్యదర్శి టి.మణికంఠ, కార్యదర్శులు ఓ.సాయిప్రసాద్, ఏ.లక్ష్మణ్, ముత్యాల నిఖిల్, అమృతం శ్రీఫణి తదితరులు పాల్గొన్నారు.

# కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్ గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ .. గ్రీన్‌భద్రాద్రి సభ్యులు నిరంతరం మొక్కలు నాటుతూ భద్రాచలానికి హరిత భద్రాద్రిగా మారుస్తున్నారని, గ్రీన్‌భద్రాద్రి వారు నాటిన మొక్కల వల్లనే భద్రాచలంలో ఎక్కడ చూసిన మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సంపత్, గౌరవాధ్యక్షులు బోగాల శ్రీనివాసరెడ్డి, గాదె మాధవరెడ్డి, బెల్లంకొండ రాము, గంగాభారతి, ఉప్పాడ రాంప్రసాద్‌రెడ్డి, తంగేటి కృష్ణ, బండారు తిలక్, రాచమళ్ళ రాము, గంగాభారతి, సీతామహాలక్ష్మి, ఎల్‌ఐసీ ఆఫీస్ సిబ్బంది నర్సింహారావు, ముఖర్జీ, రామకృష్ణ, పూర్ణచంద్రరావు, శంకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**-సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

ఉన్నత విద్య అభ్యసించి సరైన ఉపాధి లేక నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతుందని కేంద్రంలో భాజపా అధికారంలోకి వస్తే కోటి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి కాలం వెల్లదీస్తుందని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న మోదీ సర్కార్ తీరును నిరసిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునిల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు డానియల్




ప్రదీప్ అధ్యక్షతన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణం కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని రంగాల ఉద్యోగాలు భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. విద్యా ఉపాధి హక్కుల కొరకు యువజన ఉద్యమాన్ని బలపేతం చేయాలని పట్టణంలోని ప్రతి కాలనీలో యువజన సమాఖ్య కమిటీల ద్వారా యువకులను చైతన్యం చేసి సమ సమాజ నిర్మాణం పాటుపడాలని ఏఐవైఎఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ ఇన్చార్జ్ దారపునేని రమేష్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు డానియల్ ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ భరణి హరీష్, బద్ది బాబీ, తిరుపతి రావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొల్లూరి రాజేంద్రప్రసాద్, నాగమణి దంపతులు వారు కుమారులు, కుమార్తె సాయికృష్ణ, స్వప్న ఇచ్చిన నూతన పట్టు వస్త్రాలతో అమ్మవారికి అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దేవాలయ చైర్మన్ మక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా కర్ర అనిల్‌రెడ్డి ఎన్నిక

భద్రాచలం ప్రభాతవార్త:

ఆదివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా కర్ర అనిల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కన్నా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాయని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా మామిడి సోమయ్య, బసవ పున్నయ్యలు



తెలిపారు. ఇదే స్ఫూర్తిని అన్ని జిల్లాల బాధ్యులందరు కొనసాగించాలని అన్నారు.. ఈ సందర్భంగా కర్ర అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఏకైక జర్నలిస్టుల సంఘం టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని ఆయన అన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కర్ర అనిల్‌రెడ్డిని పలు జర్నలిస్ట్ సంఘాలకు చెందిన యూనియన్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

# గ్రీవెన్స్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ స్నేహలత



ఖమ్మం, నవంబర్ 28, ప్రభాతవార్త : గ్రీవెన్స్‌డే సమర్పించిన ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని స్దానిక సంస్ధల అధనపు కలెక్టర్ స్నేహాలత మొగలి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డేను పురష్కరించుకుని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్‌తో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శాఖల వారీగా పెండింగ్ గ్రీవెన్స్‌లను సమీక్షించారు. గ్రీవెన్స్‌లను త్వరితగతిన పరిష్కరిం చాలని, గ్రీవెన్స్ వెబ్ సైట్‌లో ధరఖాస్తుల పరిష్కారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారినీ శిరీష, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటీలో ప్రాంగణ నియామకాలు

## 9మంది విద్యార్థులు ఎంపిక



ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 28, ప్రభాతవార్త : ప్రముక బహుళజాతి కంపెనీ మొదటిదశ ప్రాంగణ నియామకాల్లో 9మంది ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఈయర్ విద్యార్ధులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ సోమవారం తెలిపారు. ఇందులో సీఎస్ఈ నుండి 6గురు, ఈసీఈ నుండి ఒక్కరూ ఈఈఈ, మెకానికల్ విభాగాల నుండి ఒక్కొక్కరు ఆ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. వీరికి వార్షిక వేతనం రూ. 3.6లోలు లభిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు ఎంపికైన సదరు విద్యార్ధులకు సోమవారం మెమెంటోలు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... తమ కళాశాలలో విద్యార్ధులకు ప్లేస్‌మెంట్ లక్ష్యంగా విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. దీనిలో బాగంగానే గత విద్యా సంవత్సరం రికార్డు స్దాయిలో 275 మందికి పైగా తమ కళాశాల నుండి విద్యార్ధులు పలు బహుళ జాతి కంపెనీలలో ప్లేస్‌మెంట్‌లు సాదించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని ప్లేస్‌మెంట్‌లు సాధించేందుకు కార్యాచరణను రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రి, ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ జి సుభాష్ చందర్, జి ప్రవీణకుమార్, టీపీవోఎన్ సవిత, హెచ్‌వోడిఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, నవంబర్ 28, ప్రభాతవార్త : ధాన్య సేకరణ కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం అన్నారు. కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో అధికారులతో ధాన్య సేకరణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 221 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాధించి, అన్ని కేంద్రాలను ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 25కేంద్రాలలో 355మంది రైతుల నుండి 2391.040 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 2210.400 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించినట్లు ఆయన అన్నారు. 355మంది రైతుల నుండి రూ. 4,80,70,554 విలువ గల ధాన్యం కొనుగోలుకు గాను ఇప్పటికి 143మంది రైతులకు చెందిన రూ. 1,66,37,384ల ధాన్యం ఓపిఎంఎస్‌లో నమోదు చేసినట్లు 113 మంది రైతులకు రూ. 97,79,816లు చెల్లింపులు చేసినట్ల ఆయన తెలిపారు. 95లోల గన్ని బ్యాగులకు గాను రూ. 68,27,850లు అందుబాటులో ఉన్నట్లు ఆయన అన్నారు. అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, ఫౌర సరఫరాల జిల్లా మేనేజర్ సోములు, ఎప్సిఐ మేనేజర్ రంగ ప్రసాద్, డీఆర్డీవో విద్యాచందన, డీసీవో విజయకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి సరిత, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, కార్యదర్శి నగేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**-గెరిల్లాయుద్దాన్ని విస్తృత పరచండి**

**-పరిష్కార దాడిని ఓడించాలి**

**-మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు అభయ్**

చర్ల, ప్రభాతవార్త : పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) 22వ వార్షికోత్సవాన్ని గ్రామీణ ప్రాంతాలలో విప్లవాత్మక ఉత్సాహంగా జరుపుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు అభయ్ పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీతో పాటు పిఎల్‌జీఏ యూనిట్లూ, విప్లవ ప్రజా ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు విప్లవకారులు ఈ వార్షికోత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాయుధ్ధాన్ని నిర్మించడానికి శతృవు ప్రారంభించిన ప్రతివిప్లవ పరిష్కారం వర్గపోరాటం మరియు గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం సామూహిక స్థావరాన్ని పెంచడం, సైనిక శక్తిని మరింత పెంచి ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని పేర్కొన్నారు. అన్ని పార్టీ కమిటీలు కమాండోలు, పిఎల్‌జీఏ సభ్యులు, ప్రజాసంఘాలు, విప్లవయోధులు, ప్రజాప్రభుత్వాలు, ప్రజాసంఘాల నాయకులు, విప్లవ ప్రజానీకం, రాజకీయ సైనిక సంస్థాగత సాంకేతిక మరియు సాంస్కృతిక రంగాలలోని విప్లవకారులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజాయుద్ధంలో గాయపడిన సహచరులు త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. గత ఏడాది కాలంలో తమ ప్రాణాలను అర్పించిన వీర గెరిల్లా యోధులకు విప్లవనివాళులు అర్పించారు. 11 నెలల కాలంలో 132 మంది ఉద్యమసహచరులు అమరులయ్యారని, భారత విప్లవోద్యమాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2017 మే లో విప్లవాత్మకదాడిని ప్రారంభించాయని, ఈ దాడిని ఓడించే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని వీరోచిత పిఎల్‌జీఏను ఈ కాలం అంతా ఈ యుద్దంలో ప్రజలు, ప్రజామిలీషియా భాగస్వామ్యం నుండి వేరు



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
మణుగూరు–పాల్వంచ ఏరియా కమిటీ

చేయలేమన్నారు. ఏడాది కాలంలో శతృవుపై సాగిన పోరాటంలో పారా మిలటరీ మరియు కమాండో దళాలకు చెందిన 31 మంది సైనికులు హతం అవ్వగా 154 మంది గాయపడ్డారని, ఈ ఏడు ఆధునిక ఆయుధాలు వందలాది కంట్రిడ్జ్‌లు, ఇతర సైనిక సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని, 69 మంది పోలీసు ఇన్‌ఫార్మర్‌లు, ఏడుగురు దోపిడీ రాజకీయనాయకులు, ఆరుగురు ప్రజాశతృవులతో పాటు మరో ఆరుగురు దేశద్రోహులను నిర్మూలించడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా చాలాచోట్ల ప్రభుత్వ ఆస్తులు దళారు బ్యూరోక్రాట్ పెట్టుబడిదారులు దోచుకున్న ఆస్థులు నేలమట్టం అయ్యాయని అన్నారు. 100 ఎన్‌కౌంటర్‌లలో పీఎల్‌జీఏ దళాలు, పోలీసు, పారామిలటరీ, కమాండో బలగాలను ప్రతిఘటించామని అన్నారు. మొత్తం మీద గడిచిన 11 నెలలలో పిఎల్‌జీఏ ప్రాణాళిక బద్ధమైన ఆకస్మిక దాడులు, అవకాశ వాద దాడులు, స్నిపర్ కార్యకలాపాలు, బూబిట్రాప్ మరియు రిమోట్ కార్యకలాపాలు, విధ్వంసకర కార్యకలాపాలు, మొదలగు కార్యక్రమాల్లో పైచేయి సాధించామని అన్నారు. గత రెండేళ్ళుగా దండకారణ్యం, బీహార్, జార్ఖండ్ పోలీసు క్యాంపులు, గనులు, రోడ్లు, కల్వర్టులు, డ్యాం ప్రాజెక్టులపై పోలీసుల హత్యలు, ఊసకోతలకు వ్యతిరేకంగా పెట్టుబడిదారి కంపెనీలకు, స్థానిక దళారీలకు వ్యతిరేకంగా కేంద్రం కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయని అన్నారు. అంతర్జాతీయంగా మా పార్టీ విప్లవోద్యమంపై పాలక వర్గాల ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా పీపుల్‌వార్ ఆఫ్ ఇండియా (సీఎస్‌పీడబ్ల్యూఐ) ఇండియా యొక్క ఇంటర్నేషనల్ ప్రాటర్టటీ కమిటీ నాయకత్వంలో పీపుల్ వార్ ఆఫ్ ఇండియా దాదాపు 30 దేశాలలో ఉద్యమాలకు మద్దతుగా పెరుగుతున్నాయని అన్నారు. అంతర్జాతీయంగా 2023లో ప్రపంచ ఆర్ధిక వ్యవస్థ వృద్ధి ఆశించిన స్థాయిలో ఉండదని, ప్రపంచంలోని చాలా దేశాలు ఆర్ధిక మాధ్యన పడతాయని, అంతర్జాతీయ ద్రవ్యనిధి అంచనా వేసిందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడింట ఒక వంతు ఈ సంవత్సరం లేదా వచ్చే ఏడాది తగ్గిపోతుందని, ప్రపంచంలో మూడు అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థలు అయిన అమెరికా, ఇరోపిన్ యూనియన్, చైనాలలో స్థబ్ధత ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర హక్కుల కోసం వర్గపోరాటాలు గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం చేయడం కమ్యూనిస్టు పార్టీ యొక్క ప్రముఖ స్కాడ్ ఎఫ్ బాధ్యతను, పొల్యూషన్ దాడిని ఓడించండి .. విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి. అప్పుడే అంతిమ విజయం మనదవుతుందని అన్నారు. పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించుకుంటూ విప్లవ ఉద్యమం యొక్క అజేయతపై విస్తృత ప్రచారం గావించాలని, భారత మావోయిస్టు ఉద్యమ సహచరులకు విప్లవకారులకు, విప్లవాదులకు సానుభూతిపరులకు, ప్రజలకు, పీఎల్‌జీఏ వార్షికోత్సవ శుభాకాంక్షలను మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు అభయ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

**-పిఎల్‌జీఏ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి**

**-మణుగూరు – పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్యం**

డిశంబర్ 2 నుండి 8 వరకు వారం రోజుల పాటు జరగనున్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వార్షికోత్సవాలను గ్రామగ్రామాన విప్లవోత్సాహంతో నిర్వహించాలని మావోయిస్టు మణుగూరు – పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్యం సోమవారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. పిఎల్‌జీఏ కొనసాగించిన సాయుధ, వ్యవసాయ, విప్లవ, గెరిల్లా యుద్ధం మరొక నూతన విప్లవం ముందుకు స్వాగతం పలుకుతుందని అన్నారు. పిఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను జరుపుకోవడంతో కేంద్ర కమిటీ చాలా సంతోషంగా ఉందని, అత్యంత ఉత్సాహ భరితమైన ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర, రాష్ట్ర కమిటీలకు, ఎర్రసేన కమాండర్‌లకు యోధులు, ప్రజాసంఘాలు, విద్యార్ధి యువజనులకు ప్రొఫెసర్‌లకు ఉత్సావాల్లో పాల్గొనాలని పిలుపునిస్తుంది. పిఎల్‌జీఏ సల్లాజూడెంను ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను గట్టిగా ప్రతిఘటించిందని, ఇప్పుడు వ్యూహాత్మక సమాధాన్‌కు ఎదురొడ్డి సమాధానం చెపుతుందని అన్నారు. ప్రజలు పిఎల్‌జీఏకు ప్రాణం పోశారని, పీఎల్‌జీఏ ప్రజలను ప్రాణం ఇస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నిర్మూలించడం కోసం తీవ్రంగా దాడులు చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో పీఎల్‌జీఏ బలగాలు ప్రజలతో మమేకం అవుతూ .. గ్రామగ్రామాన ముఖ్యభూమిక నర్వహించాయి దీని ఆధారంగావర్గపోరాటాన్ని గెరిల్లా యుధ్ధాన్ని విస్తృతం చేస్తూ శతృవు విప్లవ ప్రతిఘటింకసమాధాన్ దాడిని ఓడించాలని విప్లవోద్యమాన్ని పురోగింపజేస్తాం అని విజయం మనదే అని మావోయిస్టు మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ కార్యదర్శి సూర్యం పత్రికలకు పంపిన లేఖలో పిలుపునిచ్చారు.

# పీఎల్‌జీఏ 22వ వారోత్సవాలను విప్లవోత్సహాలతో జరుపుకుందాం

చర్ల, ప్రభాతవార్త :

22 సంవత్సరాలుగా పార్టీపై పీఎల్‌జీఏపై సల్లాజుడుం, గ్రీన్‌హంట్ సమాధాన్ – ప్రహార్ లాంటి వ్యూహాత్మక దాడులను, పీఎల్‌జీఏ ప్రజల మిలీషియా మద్దతుతో గెరిల్లా యుద్ధ తంత్రతతో ఎదుర్కొంటూ పురోగమిస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల – శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట మంగళవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. ఎం.ఎల్.ఎం సిద్ధాంతం వెలుగుతో సామ్రాజ్యవాద, భూస్వామ్య, దళారీబూర్జువా, పెట్టుబడిదారీ దోపిడి, వర్గాల కుట్రలను బహిర్గతం చేస్తూ, వార్టీ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని త్రిప్పికొడుతూ, పీడిత ప్రజలను ఐక్యం చేస్తూ, పార్టీ, పీఎల్‌జీఏ ముందుకు సాగుతూనే ఉందని, దండకారణ్యంలో జనతన సర్కార్లను నిర్మించి, దేశానికి దిక్సూచిగా చూపుతున్న సీపీఐ (మావోయిస్టు) పార్టీ



నాయకత్వంలో 2 డిశంబర్ 2000 నాడు ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) ఏర్పడిందని, 22 సంవత్సరాలుగా పీడిత ప్రజల విముక్తికి ఆవశీరణంగా సుత్తికొడవలి, ఎస్‌ఎల్‌ఆర్ గుర్తుగా ఉన్న పీఎల్‌జీఏ జెండా దేశంలో ఎగురుతూనే ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ దోపిడి ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం సంక్షేమ పథకాలను తెస్తూ ప్రజలను నిమ్మించి గద్దెనెక్కారని, ప్రజలను నిత్యం దోపిడి చేస్తూ వారి కష్టాల, కన్నీళ్లతో వారి సంపదను పెంచుకుంటూ అధికారాన్ని కొనసాగిస్తూ ర్రజలను బలిపశువులను చేస్తున్నారని అన్నారు. చర్ల – శబరి ఏరియాలో కూంబింగ్ గ్రామాలను వెతుకుతూ పోలీసులు పదవుల కోసం అమాయక ప్రజలపై నక్సలైట్ల ముద్రవేసి జైల్లో బంధిస్తున్నారని, కొత్తగా పోలీసు క్యాంపులను నిర్మాణం చేస్తూ గ్రామాలపై దాడులు చేస్తూ ఉన్న బట్టలు, డబ్బులు, వస్తువులను తీసుకుని పోతున్నారని అన్నారు. పోలీసుల దౌర్జన్యానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని, చట్టాలు, కోర్టులు ప్రభుత్వానికి పోలీసులకు చుట్టాలుగా మారాయని, ఈ దోపిడి దుర్మార్గ వ్యవస్థలో న్యాయం ఎప్పటికి పేద ర్రజల దరి చేరదనేది అక్షరసత్యం పేర్కొన్నారు. ప్రతిఒక్కరు ఇప్పటికైనా ఈ దోపిడి ప్రభుత్వాల కుళ్ళిన వ్యవస్థను కూల్చివేయడానికి సాయుధులు కావాలని పేర్కొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల వైద్యపరీక్ష ఖర్చులు యాజమాన్యం భరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ప్రాథమిక వైద్య పరీక్షల ఖర్చులు యాజమాన్యమే భరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, వినోద్, రాజకొమురయ్య, ప్రవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓట్లు నమోదు చేసుకోవాలి

## అఖిలపక్ష పార్టీల సమావేశంలో తహసీల్దార్ నాగరాజు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:



కొత్త ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వచ్చే నెల 8లోపు కొత్త ఓట్లు నమోదు చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవాలని అన్నారు. ఓటరు లిస్టులో పేరు నమోదు, మార్పుల విషయంపై ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక సదుపాయాలు కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని నందు కార్మికులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని టీబీజీకేఎస్ వర్కుమెన్ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం టీబీజీకేఎస్ సభ్యులచే వర్కుమెన్ కమిటీ సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 2 నుంచి కొండాపురం భూగర్భగని నందు కంటిన్యూయస్ మైనర్ యంత్రం ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ చేపడుతున్న దృష్ట్యా అన్ని వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, మధుబాబు, శ్రీకాంత్, విజయ్‌పాల్, నరేష్, కమిటీ సభ్యులు నాగెల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు, వెంకటేశ్వర్లు, గాంధీ, రమేష్, పవన్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో టీబీజీకేఎస్ నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం 11వ వేజ్‌బోర్డు విషయంలో జాతీయ కార్మిక సంఘాల ద్వంద వైఖరిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాలు అవలంభిస్తున్న ద్వంద వైఖరి విధానాలతోనే 11వ వేజ్‌బోర్డు ఆలస్యం అవుతుందని అన్నారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. జాతీయ కార్మిక సంఘాలకు ఎన్నికలపై ఉన్న చిత్తశుద్ధి వేజ్ బోర్డు సాధింపుపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి. వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోతు కృష్ణ, సీహెచ్‌వీ రెడ్డి, వర్మ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

కాటారం, నవంబర్ 29, ప్రభాతవార్త

ఈనెల 25న గారెపల్లి గ్రామానికి చెందిన కొట్టె బాపుపై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడు గంట మహేష్, అతడితో పాటు ఉన్న దోలి నవీన్, బొద్దు రాజశేఖర్‌లను మంగళవారం అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించినట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన సరే ఉపేక్షించేది లేదని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు హెచ్చరించారు. కాటారం మండలంలో ఇటీవల జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను అరెస్ట్ చూపి వారు మాట్లాడారు. చట్టాలను ఉల్లంఘిస్తూ నేరప్రవృత్తితో భయభ్రాంతులకు గురి చేసే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కాటారం, గారెపల్లి గ్రామాలతో పాటు కాటారం సర్కిల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. చక్కటి భవిష్యత్‌ను నాశనం చేసుకొని తల్లిదండ్రులకు చెడ్డపేర్లు తెస్తూ నేర ప్రవృత్తిని ఎంచుకొని, జల్సాలకు అలవాటు పడి యువత తమ



బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి విషయాల్లో కాటారం మండలకేంద్రంలో అనేకమందిని గుర్తించినట్లు తెలిపారు. ఇకనుండైనా సదరు వ్యక్తులు తమ నేర రూపమైన విధానాన్ని వీడనాడి తమ జీవితాలను బంగారుమయంగా మల్చుకొని, తల్లిదండ్రుల పేర్లు, గ్రామం పేరు నిలిపే విధంగా మల్చుకొని ప్రశాంత వాతావరణంలో బతకాలని సూచించారు. యువత ఎక్కువగా మద్యం, గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను గుల్ల చేసుకుంటున్నారని, దీంతో యువత ఎక్కువశాతం అనారోగ్యం భారిన పడుతున్నారని తెలిపారు. రోడ్లవెంట ద్విచక్రవాహనాలను అతివేగంగా నడుపుతూ పాదచారులను, నివాసముంటున్న ప్రజలను తీవ్ర ధ్వని శబ్దంతో భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందన్నారు. వారిపై పూర్తి నిఘా ఉంచి చట్టపరంగా గట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నేరాలకు పాల్పడుతూ ఇదే వృత్తిగా భావిస్తూ కొంతమంది అండదండలు ఉంటాయనే మూర్ఖత్వపు ఆలోచనలో పరిభ్రమిస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటూ నేరాలను పాల్పడితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ఇప్పటికైన యువత పెడదారిన పట్టకుండా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు ఎవరైనా చేస్తే ఎంతటి వారినైనా సరే, వారికి అండదండలు ఎంతగా ఉన్న సరే చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఇప్పటికైనా యువత మంచి భవిష్యతను ఎంచుకొని తమ జీవితాలకు బంగారుబాటలు వేసుకోవాలని సిఐ రంజిత్ రావు సూచించారు.

# ఆరుతడి పంటలతో రైతులకు మేలు

## మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:

తక్కువ ఖర్చుతో రైతులకు దిగుబడి వచ్చే విధంగా నీటితో అవసరం లేకుండా ఆరుతడి పంటలు వేసుకున్నట్లయితే రైతులక ఎంతో మేలు జరుగుతుందని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు సొసైటీ కార్యాలయంలో పెసర, మినుము, పచ్చిశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టా పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తమ వెంట తీసుకోని రావాలన్నారు. మినుములు 2 కేజీలు రూ.204.50పైసలు, పెసర్లు 2 కేజీలు రూ.209.40 పైసలు, పచ్చిశనగలు 25 కేజీలు రూ.1575 చొప్పున ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా లక్ష్మీనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్29:

మణుగూరు మండలం సీనియర్ ఏఐటీయూసీ నాయకులు ఆర్.లక్ష్మీనారాయణను ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా మహాసభలో ఎన్నికైనట్లు మంగళవారం తెలిపారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యాదాద్రి జిల్లాలో జరుగుతున్న సందర్భంగా పినపాక నియోజకవర్గం నుంచి ఆర్.లక్ష్మీనారాయణకు రాష్ట్ర సమితి సభ్యులుగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో తోట రమేష్, అక్కి నర్సింహారావు, జక్కుల రాజబాబు, కొత్తపల్లి సత్యనారాయణ, తోగటి కుమార్ తదితరులు ఉన్నారు.

# పోడు పట్టాల మంజూరులో జాప్యం చేస్తే ఉద్యమం ఉధృతం

**- ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రంగారావు**




**ఇల్లెందు, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో అడవిని నమ్ముకుని జీవిస్తున్న పోడు సాగుదారులకు కేసీఆర్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా సర్వేల పేరుతో జాప్యం చేస్తుందని, రైతులకు, అటవీశాఖ అధికారుల మధ్య వైరుద్యాన్ని సృష్టిస్తూ పబ్బం గడుపుతున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం బొజ్జాయిగూడెంలో నిర్వహించిన మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజన ఆదివాసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని అడవి నుంచి గెంటివేసే కుట్రలకుపన్నాగం పన్నుతున్నారని విమర్శించారు. ఆదివాసీలు సాగుచేసే ప్రతి కుటుంబానికి పదెకరాలకు హక్కు పత్రాలను మంజూరీ చేయాలని లేని పక్షంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుడు ఖాయమన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మతతత్వ విధానాలను దూకుడుగా ముందుకు తీసుకొస్తున్నారని, ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడనుందన్నారు. దేశంలో స్వేచ్ఛ సౌభ్రాతృత్వం, పౌర స్వామిక హక్కులను కాపాడుకేనే బాధ్యత, కర్తవ్యంతో దేశ ప్రజలు మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ప్రసంగించగా, నాయకులు నాయిని రాజు, ఆర్ఎస్సీ బోస్, బుర్ర వెంకన్న, సావిత్రి, అజ్మీర బిచ్చ, పూనెం కుమార్, అజయ్‌లు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల విద్యార్థుల్ని అభినందించిన జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఇల్లెందు సింగరేణి పాఠశాలలో ఈనెల 24 నుంచి 26 వరకు నిర్వహించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను సోమవారం జీఎం ఎం.షాలేమురాజు తిలకించారు. ఈ ప్రదర్శనలో సింగరేణి పాఠశాలకు ఏడు బహుమతులు సాధించిందని ఇందులో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రెండు ప్రదర్శనలు ఎంపికయ్యాయని జీఎంకు ఉపాధ్యాయ బృందం వివరించింది. అనంతరం విద్యార్థులను జీఎం అభినందిస్తూ భవిష్యత్తులో జరిగే రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని జీఎం కోరారు. అలాగే ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా 87వ, 88వ వారాల్లో నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, ఎజీఎం ఇఅండ్ఎం జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, బొద్దుల శ్రీనివాసరావు, ఎం.విష్ణుప్రియ, మేరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుత్తి కోయలను అడవుల నుండి వెళ్లగొట్టడం రాజ్యాంగ విరుద్ధం



**టేకులపల్లి,ప్రభాతవార్త:** ఫారెస్టు అధికారి శ్రీనివాసరావు హత్యను అడ్డం పెట్టుకుని ఎర్రబోడు గ్రామంలో ఉన్న గుత్తి కోయలను అడవులు, స్థలాలను వదిలి వెళ్లి పోవాలని పంచాయతీ అధికారులు తీర్మానం చేయం రాజ్యాంగ విరుద్ధం అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2000సంవత్సరంలోకి ఆదివాసిలు తెలంగాణలో వచ్చి నివాస స్థలాలను , పంట చేలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని వారిని రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ నుంచి పంపాలనే ఆలోచన మంచిది కాదన్నారు. భారత రాజ్యాంగంలో ఎక్కడైనా ఏ పౌరుడైనా దేశంలో జీవించే హక్కు ఉన్నాయని అన్నారు. ఆదివాసుల జీవనాధారామైన పోడు భూములలోని పంటలను సర్వనాశనం చేసి ఆదివాసీలను నగ్నంగా చిత్రహింసలకు గురిచేసి, గర్భిణి స్త్రీలు, పిల్లతల్లులు అని చూడకుండా కేసులు పెట్టి జైళ్లో పెట్టి అక్రమ కేసులు బనాయించి పంటలను ధ్వంసం చేసిన రోజు ఈ అధికారుల తీర్మాణాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు. ఎర్రబోడు ప్రజలను గ్రామ బహిష్కరణ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని లేని యెడల సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో దశల వారిగా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో వెంకట్రావు, రామచంద్రరావు, ఎట్టి నరసింహారావు, లాలు తదితరులు పాల్గొన్నారు.

# లాజిస్టిక్ కౌంటర్‌ను వినియోగించుకోవాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన టీఎస్ ఆర్టీసి లాజిస్టిక్ కౌంటర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.హరివర్మ అన్నారు. సోమవారం లాజిస్టిక్ సర్విసు కేంద్రంను ప్రారంభించి మాట్లాడారు. అతితక్కువ చార్జీతో అతి వేగంగా భద్రంగా గమ్యస్థానాలకు చేరవేయబడుతాయని ఈ సర్వీసును ప్రజలందరు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి. హనుమ, బోడ బాలునాయక్, సాయికృష్ణ, తావుర్యానాయక్, బానోత్ సరిలాల్, వినోద్ పాల్గొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే ప్రకటించాలి




**టేకులపల్లి, ప్రభాతవార్త :** మండల టీఎస్ యూటీఎఫ్ మండల మహాసభ రామకృష్ణరాజు ప్రాంగణంలో మండల అధ్యక్షులు మాలోత్ బాలునాయక్ అధ్యక్షతన సోమ వారం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య కిశోర్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలపై కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు రవాల్సిన మూడు డీఏలు కూడా ఇంత వరకు ప్రకటించలేదని, పీఆర్‌సీకి అనుసందాన జీవోలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏ విధంగా సీపీఎస్‌ను రద్దుచేసి కొన్ని రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని ప్రకటించాయని, ధనిక రాష్ట్రమని చెప్పుకుంటున్న తెలంగాణలో ఇంకా పాత పెన్షన్ అమలు కాకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, హదీరామ్, బాలు, రామచంద్రరావు, మంగతాయి, మాన్సింగ్, రాంజీ, జానకి, జావిద్, పాల్గొన్నారు.




## జేకే-5 ఓసీలో ఎస్కార్ట్ వాహనాన్ని ప్రారంభించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఉపరితలగనికి నూతనంగా కేటాయించిన ఎస్కార్ట్ వాహనాన్ని సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ యంత్రాల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, పని గంటలలో ప్రతి నిమిషం విలువైనదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. యంత్రాలను సజావుగా వినియోగించినట్టయితే అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం.చిన్నయ్య, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పాల్గొన్నారు.

## ఆదివాసీలను అడవినుంచి గెంటివేయడం చట్ట విరుద్ధం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** అటవీశాఖ అధికారి చలమల శ్రీనివాసరావు హత్యను అడ్డుపెట్టుకొని ఎర్రబోడు గ్రామస్తులను వారు ఉండే నివాస స్థలాలను వదిలి వెళ్లి పోవాలని పంచాయతీ అధికారులు తీర్మానించడం అటవీశాఖ అధికారులు వారికి నోటీసులు ఇవ్వడం సరైనది కాదని ఇది చట్ట విరుద్ధమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలను తమ నివాస ప్రాంతాల నుంచి వెళ్లగొట్టే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలను ఖాళీచేసి వెళ్లమనడం చట్టవిరుద్ధమైనదని, ఈ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. సమావేశంలో న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** గిరిజన హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా కార్యదర్శి కొక్కు సారంగపాణి, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జటంగి వెంకన్న,మండల కార్యదర్శి తొగర సామేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు మండలం రొంపేడులో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద డైలీవేజ్ వర్కర్లు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా పాల్గొని మాట్లాడారు. డైలీవేజ్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని, చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు కల్పించాలని, 12 నెలల పెండింగ్ వేతనాన్ని చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి.సుజాత, కె.విమల, బి.పిచ్చయ్య, ఎస్.లింగమ్మ, వి.శాంతమ్మ పాల్గొన్నారు.

# కోర్టు భవనానికి సానుకూలమే: జిల్లా జడ్జి

## జనవరి లోగా ప్రారంభానికి సిద్ధం

### యంయల్ఏ పట్టుదల వల్లనే సాధ్యం

*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :*

నియోజకవర్గ పరిదిలో దమ్మపేట మండలానికి కోర్టు ప్రాంగణం మంజూరుకావడం, అట్టి ప్రాంగణం సానుకూలంగా ఉందని కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని యస్సీ హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. హాస్టల్ నిరుపయోగంగా ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులు అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్ళడం జరిగింది. గతంలోనే ఈ మండలంలో కోర్టు ప్రాంగణం కావాలనే అభ్యర్ధన గురించి సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు తన అకుంఠిత పట్టుదలతో గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి రాదారాణి ని కలిసి మర్యాదపూర్వక విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆమె ఆదేశానుసారం జిల్లా న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ దమ్మపేట వచ్చి కోర్టు ప్రాంగణానికి కావాలిసిన వసతులు అన్ని సక్రమంగా ఉన్నాయా...? లేదా..? అనే విషయాన్ని పరిశీలించారు. ప్రతి గదిని క్షుణ్ణంగా



పరిశీలించిన పిదపనే " ఈ ప్రాంగణం సానుకూలంగా ఉందని, తక్షణమే మరమ్మతులకు ఏర్పాట్లు చేసుకోండి. వచ్చే జనవరి లోనే ప్రారంభానికి సిద్దం చేయండి..అంతా శాసన సభ్యులు చొరవ వల్లనే త్వరగా మంజూరు కావడం సంతోషకరమని " అన్నారు. ముందుగా పుష్పగుచ్చం అందజేసి న్యాయమూర్తిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యంయల్ఏ మెచ్చా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం నుండి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి కోర్టు పనులపై వెళ్ళేవారికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే అన్నారు. అందుకే దాదాపుగా 80కి.మీ. దూరం వెళ్ళి అక్కడ కోర్టు పనులు చూసుకునే వారికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే సదుద్దేశ్యంతోనే ములకలపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట మండలాల పరిదిలో ఉన్న పోలీస్ స్టేషన్ల నుండి వందలాది కేసులు కోర్టులకు వెళుతుండగా అందరికి అందుబాటులో



ఉండేందుకు చొరవచూపడం జరిగిందన్నారు. వచ్చే జనవరి లోగా కోర్టును ప్రారంభించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిపి రాధాకృష్ణ,అడ్మినిస్ట్రేటివ్ అధికారి అనిత, బార్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బార్ సెక్రటరి బి. మాధవరావు, వెంకటక్రిష్ణ, ఎంప్లాయిస్ సెక్రటరి రామిశెట్టి రమేష్, అడ్వకేట్స్ లక్కినేని నరేంద్ర, ఉడతనేని శ్రీనివాస్, యంయన్వి రమణ, మారం సతీష్,ప్రజా ప్రతినిదులు సర్పంచ్ వెంకటేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, రాచూరుపల్లి సర్పంచ్ తోటరాజు, దొడ్డాకుల రాజేశ్వరరావు, గ్రామస్థులు చిన్నశెట్టి సత్యనారాయణ, వీరరాఘవులు, పగడాల రాంబాబు, పండూరి వీరబాబు, యార్లగడ్డ బాబు, రావూరి వీరయ్య, కౌలూరి నాగయ్య, సోడెం గంగరాజు, అబ్దుల్ జిన్నా తదితరులు ఉన్నారు.




## పదోన్నతి పొందిన గండుగులపల్లి అంగన్‌వాడీ టీచర్



*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి అంగన్‌వాడీ టీచర్ సున్నం సూజత సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో మంగళవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆమె కలుసుకొని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అదే విధంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సోసం ప్రసాద్, తెరాస యువ నాయకుడు కాసాని నాగప్రసాద్, తుమ్మల శేషుబాబు, సున్నం రాంబాబు, కాసాని మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మెచ్చాను కలిసిన ఆయిల్‌ఫెడ్ చైర్మన్



*దమ్మపేట/ అశ్వారావుపేట రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దమ్మపేట మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెంలో మెచ్చా నివాసంలో కలుసుకొని అశ్వారావుపేట, అప్పారావుపేట పామాయిల్ కార్మగారాల అభివద్ధి అంశాలపై చర్చించారు. అదే విధంగా మొక్కల సమస్యల గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో రామకృష్ణారెడ్డిని మెచ్చా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, అప్పారావుపేట కార్మగారాల మేనేజర్‌లు కల్యాణ్, బాలకృష్ణలు ఉన్నారు.

## పేటలో దీక్షా దివాస్ కార్యక్రమం

### కెసిఆర్ చిత్రానికి పాలాభిషేకం

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త:*



తెరాస శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా 2009 నవంబర్ 29న కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజైన ఈ దీక్షా దివాస్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణనీయమైన రోజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ముబారక్‌బాబ, తెరాస టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మందపాటి మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాష్‌రావు, కలపాల శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరసనను జయప్రదం చేయండి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త*



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పీ నేత మల్లుభట్టివిక్రమార్క, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య ఆదేశాలతో రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నేడు నిర్వహించే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్, రుణమాఫీ, పోడు భూముల సమస్యలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. . పోడు భూముల సమస్యలు లేకుండా పోడు సాగుదారులందరికి సర్వేచేసి హక్కుపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, ఓబిసి జిల్లా అధ్యక్షులు తుమ్మా రాంబాబు, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య కళ్యాణం



*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 29, ప్రభాతవార్త*

సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని మండల పరిధిలోని నామవరం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేతయోగేశ్వరస్వామి వారి ఆలయంలో ఉపాలయంగా ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిదేవాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికి ప్రాత:కాలంనుండి జరుగుతున్న ప్రత్యేక పూజలు, అభిషేకాలలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ వైభోగాన్నితిలకించేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. స్వామివారి కళ్యాణ తలంబ్రాలనుతీసుకున్న కన్యలకు వివాహప్రాప్తి, మహిళలకు సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. కమిటీ సభ్యులఆద్వర్యంలో ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం స్వామివారికి పుష్పాలంకరణ,ఉయ్యాల సేవ, మంగళహారతి సేవా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు తేరాల వేంకట శివరామమూర్తి సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.

## గుత్తి కోయలను తరిమివేస్తే సహించేది లేదు



*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*

అమాయకులయిన గొత్తికోయలను అన్యాయంగా ఎర్రబోరు గ్రామం నుండి బలవంతంగా తరలించి గొత్తికోయలను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కోర్స వెంకటేష్ దొర అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తి అయినా ఎక్కడ అయినా స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని అందుకు ప్రతీ ఒక్కరూ ఈ దేశంలో సమానం అని అన్నారు. గొత్తికోయలకు అండగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ న్యాయ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నబాబు, కుంజా చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో మండల విద్యార్థిని ప్రతిభ




*దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:*

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో మండలంలోని నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీలక్ష్మి ప్రతిభ కనబర్చింది. ఈ ప్రదర్శనలో సైన్స్ ఇన్నోవేషన్ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించగా శ్రీలక్ష్మికి ప్రథమ బహుమతి గెలుచుకొని జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా డిఇఓ సోమశేఖర్‌శర్మల చేతుల మీదుగా స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో హెచ్‌ఎం ఆర్ పద్మావతి అధ్యక్షతన మంగళవారం అబినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైరస్ భయంతో కుదేలైన మిర్చి రైతు



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 29**

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులు సాగుచేసిన ఏ పంటలు కూడా కలిసి రాలేదు. ప్రధానంగా మిర్చి సాగుబడితో ఆర్ధికంగా బలపడవచ్చని సంకల్పంతో మండలంలో వేలాది ఎకరాలు సాగుచేసిన మిర్చి రైతుల పరిస్తితి ఆగమ్య గోచరంగా మారింది. మండలంలోని అనేక ప్రాంతాలలో మిర్చిపంట సాగు చేసిన క్రమంలో తోటలు ఏపుగా పెరిగి పూత. పిందె వస్తున్న తరుణంలో కొన్ని తోటలకు గత ఏడాది వచ్చిన నల్లి వైరస్ వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రత్యామ్నాయ మందులను రైతులు పిచికారి చేస్తున్న కొన్ని ప్రాంతాలలో మిర్చి తోటలకు వైరస్ సోకినట్లుగా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రైతులు తాము సాగుచేసిన మిర్చి తోటలను కొంత మేర వైరస్ బారి నుండి రక్షించుకున్నా ఇటీవల కురిసిన అకాల వర్షాలు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రైతులకు భారీగా నష్టాలకు గురిచేసాయి ఒకవైపు పూత రాకపోవడం, మరోవైపు చెట్లు ఎండిపోవడం, రైతులను ఆవేదనకు గురిచేసాయి. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు పెట్టుబడులు వెళ్లే అవకాశాలు లేనందున దిగాలు చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు మిర్చితోటలకు పెట్టుబడులుగా రైతులు పెట్టారు, కనీసం రెండు కాపులు దిగుబడులు వచ్చినా నష్టాలు రావని రైతులు తెలుపుతున్నారు. గత వారం రోజుల క్రితం రెండుమూడురోజులు చిరుజల్లులు పడటంతో భయపడ్డరైతులు రెండు రోజులుగా చలి తీవ్రత అధికం కావటంతో తెగుళ్ల తగ్గిపోతాయనే ఆశలు చిగురించాయి.ఏది ఏమైనా గత రెండేళ్లుగా తామర పురుగుసోకి మిర్చి తోటలు వైరస్ బారిన పడటం రైతులలో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి.

# మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వైరా,నవంబర్29,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నుండి 14వ వార్డు వరకు, 20వ వార్డుల్లో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ కృషి పట్టుదలతో, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో టియుఎఫ్ఐడిసి మున్సిపాలిటీలో 95% రోడ్లను సిసి రోడ్లను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన శిలాఫలకాలు ఆవిష్కరించారు. 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో సూతకాని జైపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో శాసనసభ్యులు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైరా నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వైరా మున్సిపాలిటీగా అభివృద్ధి దిశలో దూసుకు వెళ్లిందని, 20 వార్డుల్లో వార్డు కోటి రూపాయలతో పనులు పూర్తయ్యాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా రూ.30కోట్లు తీసుకొని వచ్చిన వైరా మున్సిపాలిటీతో పాటు వైరా నియోజకవర్గం మొత్తాన్ని కూడా అభివృద్ధి దశలో నిలపటానికి డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా చేయడానికి నా వంతు కృషి చేస్తానని రాములునాయక్ తెలియజేశారు. సహకరిసునతన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్‌లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం 8వ వార్డులో నూతనంగా గృహ ప్రవేశం చేస్తున్న షేక్ తాజుద్దీన్, అమీర్‌బేగం గృహానికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దీక్ష చేపట్టి 13 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీక్ష దివాస్‌లో భాగంగా 13వ వార్డులో ఉన్నటువంటి తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే సమయంలో అక్కడ దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్కూల్‌కి వెళ్లి ప్రధాన ఉపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్‌రావుతో జరుగుతున్న విద్యాబోధన పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. సరస్వతి దేవి విగ్రహానికి పూలదండ వేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, అసిస్టెంట్ కమీషనర్ అనిత, కౌన్సిలర్‌లు లగడపాటి



స్వరాజ్యం, మాదినేని సునీత, ఫణితి ఉష, కన్నెగంటి రమాదేవి, కర్నాటి నందిని, దారెల్లి పవిత్రకుమారి, వనమా విశ్వేశ్వరరావు, గుగులోతు లక్ష్మీబాయి, ఎంపిపి వేల్పుల పావని, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ భాస్కర్‌రావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, ధనేకుల వేణు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి, వైరా పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పోలా శ్రీనివాసరావు, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, చేలప సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం, వైరా పట్టణ నాయకులు భూమాత కృష్ణ మూరినత, ఫణితి సైదులు, ఏదునూరి శ్రీనివాస రావు, మరికంటి శివ, కర్నాటి హనుమంత రావు, చింతనిప్పు మురళి పాల్గొన్నారు.

# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వైరా,నవంబర్29,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6,12 వార్డుల్లో టియుఎఫ్ఐడిసి నిధులతో నిర్మించిన రూ. 2కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ కౌన్సిలర్‌లతో కలిసి ప్రారంభించారు. వార్డుల్లో ఉన్న సమస్యలను కౌన్సిలర్లు మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, లగడపాటి లక్ష్మీరాజ్యం పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 5వ వార్డులో పాత కూరగాయల మార్కెట్ నుండి వాసవి థియేటర్ వరకు సిసి రోడ్లు బాగాలేదని గాంధీచౌక్‌లో గల్లీ సమస్యను సునీత ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 12వ వార్డులో వనమా విశ్వేశ్వరరావు డ్రైనేజీ వ్యవస్థను వాసవి కళ్యాణ మండపం నుండి శ్రీనికేతన్ స్కూల్ వరకు రోడ్లు పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 6వ వార్డులో పలు సమస్యలను లగడపాటి లక్ష్మీరాజ్యం ఎమ్మెల్యేకు వివరించారు. మున్సిపాలిటీ అసిస్టెంట్, కమీషనర్ అనిత కలిసి పరిశీలించిన అనంతరం వార్డుల్లో ఉన్న సమస్యలన్ని త్వరలో పరిష్కరిస్తానని కౌన్సిలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, దిశా కమిటీ సభ్యులు కట్టా



కృష్ణార్జున్‌రావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, మండల రైతుబంధు కన్వీనర్ మిట్టపల్లి నాగి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, మేదరమెట్ల శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, రేచర్ల సత్యం, రేచర్ల వెంకటేశ్వర్లు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, రంగా సత్యనారాయణ, వజినేపల్లి వెంకటరమణ, వనమా చిన్ని, మిట్టపల్లి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి నగదు, బియ్యం వితరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 29**

కారేపల్లికి చెందిన షేక్ ఖాధిర్ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో బాదిత కుటుంబానికి జమా మసీదు కమిటి అధ్యక్షులు షేక్ గౌసుద్దీన్ బియ్యం, వెయ్యి రూపాయల నగదును మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా మసీదు కమిటి అధ్యక్షులు మాట్లాడుతూ బాదిత కుటుంబానికి మెరుగైన వైద్యసేవలు అందించే క్రమంలో తనవంతు సహకారం ఎల్లవుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జమామసీదు ఉపాధ్యక్షులు షేక్ ఖైరుద్దీన్, కార్యదర్శి జాకీర్, జాయింట్ సెక్రటరీ రియాజ్, కోశాధికారి ఎండి నసీర్ అహ్మద్‌తో పాటు ఖలీలుల్లాఖాన్, బందెల్లి, అబ్దుల వాహేద్, షాబీర్ ముస్తాక్, ఎండి గౌసుద్దీన్ పాల్గొన్నారు.

## శరవేగంగా గంగమ్మతల్లి గుడి నిర్మాణపు పనులు



**కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 29**

కారేపల్లిలో గల సుబ్బయ్య కుంట చెరువు వద్ద గంగమ్మతల్లి అమ్మవారి గుడి నిర్మాణం శరవేగంగా కొనసాగుతుంది. ఇటీవలే ఈ గుడికి సంబందిం చిన నిర్మాణపు పనులు చేపట్టగా మంగళవారంతో గుడికి సంబం దించి గోపుర నిర్మాణం పని పూర్తయింది. గుడి నిర్వహణ కమిటి నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ నెలరోజుల్లో గుడి నిర్మాణపు పనులు పూర్తయ్యేలా పనులు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. గుడి నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ ప్రాంతంలో గంగమ్మతల్లి గుడి నిర్మాణం పూర్తిచేయాలనే సంకల్పంతో పనులు ప్రారంభించినట్లు చెప్పారు ఆలయ పరిసరాల్లో భక్తులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా సుబ్బయ్య కుంట కట్టపైన గ్రామ పంచాయతీ ద్వారా చెట్లను నాటటంతోపాటు గుడి ఎదురుగానే పంచాయతీకి సంబందించిన నర్సరీ ఉందన్నారు. కుంటను టాంక్‌బండ్‌లా మార్చి విద్యుత్‌లైట్లు ఏర్పాటుచేయడంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేసేలా చర్యలు చేపడతామన్నారు.

## పౌర హక్కుల సంఘం జిల్లా



## మహాసభలను జయప్రదం చేయండి

**వైరా,నవంబర్29,ప్రభాతవార్త:**

పౌర హక్కుల సం ఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా 17వ మహాసభలు డిసెంబర్4వ తేదీన సత్తుపల్లి కళాభారతి ప్రాంగణంలో జరుగుతా యని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.రవి, ఉపాధ్యక్షులు శిరీష, సహాయ కార్యదర్శి కె.శ్రీను పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా ముద్రించిన గోడ పోస్టర్,

# రూ.54కోట్ల తో మూడు వైద్యశాలలు మంజూరు

## రూ.3కోట్ల 66 లక్షలతో 22 పల్లె దవాఖానాలు





సత్తుపల్లి ,నవంబర్ 29 ప్రభాతవార్త : సమాజంలో పేదప్రజలతో పాటుగా అన్ని వర్గాలప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని , దీనిలో బాగంగా నియోజకవర్గంలో రూ.54కోట్ల తో మూడు వైద్యశాలలు మంజూరు చేసిందని శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిదిలోని రాజీవ్ నగర్లో రూ.10లక్షలతో నూతనంగా నిర్మించిన బస్తీ దవాకానాను మంగళవారం సండ్ర ప్రారంభించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సండ్ర మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో నియోజకవర్గంలో చాలా మంది మృత్యువాతకు గురయ్యారని, ఈ ప్రాంతంలో ఆరోగ్య సేవలు అందించడం కోసం పాత వైద్యశాలల స్థానంలోనే క్రొత్త బిల్డింగ్స్ మంజూరు చేసి ,నిర్మాణాలకు నిధులు కావాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ,ఆరోగ్యశాఖామంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకువెళ్ళగా వారు ప్రజల అవసరాలనుగుర్తించి సత్తుపల్లికి 100పడకల వైద్యశాలకు రూ.34కోట్లు, పెనుబల్లి వైద్యశాల నిర్మాణానికి రూ.8కోట్లు, కల్లూరు వైద్యశాల నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేశారని సండ్ర అన్నారు. ఇప్పటికే సత్తుపల్లి వైద్యశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మిగిలిన కల్లూరు, పెనుబల్లికి టెండకర్ల ప్రక్రియ పూర్తయిందని అన్నారు. నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలలో వైద్యసేవలు అందదించాలని 22 దవాఖానాలు మంజూరు కాగా, వీటిలో 18 నిర్మాణాలు పూర్తికావచ్చాయని, వీటి నిర్మాణాలకు రూ.3కోట్ల 62 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సత్తుపల్లి, విరాట్‌నగర్, హనుమాన్ నగర్ లలో బస్తీ దవాఖానాలు మంజూరు అయ్యాయని , ఇలా వైద్యం, విద్య కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చింస్తుందని అన్నారు. గతంలో కవి శ్రీశ్రీ చెప్పిన ' నేను రానో బిడ్డో ,ప్రభుత్వ దవాఖానాకు ' అనేవారని, నేడు ధనవంతులు సైతం ' నేను వస్త బిడ్డో ప్రభుత్వ దవాఖానకు ' అంటున్నారని, దీనికి గల కారణం ప్రభుత్వ దవాఖానాల్లో అర్హులైన వైద్యసిబ్బంది, అధునాతన పరికరాలు సమకూర్చడమే కారణంగా ప్రజలు భావిస్తున్నారని సండ్ర అన్నారు. త్వరలో సత్తుపల్లి వైద్యశాలల యందు ఇసిజి, ఆల్ట్రా సౌండ్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అనంతరం లారీ అసోసియేషన్ యజమాని జ్యేష్ట లక్ష్మణరావుకు ముఖ్య మంత్రి సహాయనిధి క్రింద రూ. 4.50లక్షల చెక్కును సండ్ర అందించారు.పట్టణంలో రాజీవ్‌నగర్, హనుమాన్ నగర్, గాంధీనగర్ పలువార్డులలో సియం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మీ ,షాధీ ముభారక్ చెక్కులను లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్ళి . బాదితులను పలకరించి వారికి చెక్కులను అందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, ఆత్మ చైర్మన్ హరికిషన్ రెడ్డి, డిప్యూటీ డియం అండ్ హెచ్ వో సీతారాం, వైద్యాధికారి చింతా కిరణ్ కుమార్, డిసిసిబి డైరెక్టర్, సొసైటీఅధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, తహశీల్దార్ శ్రీనివాసరావు, కమీషనర్ కె.సుజాత, వైస్ చైర్మన్ సుజలారాణీ, కౌన్సిలర్స్ మట్టా ప్రసాద్, ఇరపా నేని రాధికాబాబి, షేక్ చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, అనిల్ ,రఘు,యండీ సతీమా ఖాతూన్. పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యస్కె రఫీ, మల్లూరు అంకవ రాజు, మండల టిఆర్‌యస్ యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్, అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల్లో విజయం సాధించిన పేదింటి కుర్రాడు



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 29

మండల పరిధిలోని నరసింహారావు పేటకు చెందిన వ్యవసాయ కూలి బిడ్డ గోపిశెట్టి ఉపేందర్‌రావు జాతీయ స్థాయిలో జరిగిన నీట్ పరీక్షల్లో ర్యాంకు సాధించి ఎన్‌సిసి కోటాలో హైదరాబాద్‌లోని టిఆర్ఆర్ఎం మెడికల కాలేజిలో ఎంబిఎస్ఎస్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి సంబంధిత పత్రాన్ని పంపారు. ఉపేందర్ తల్లాడ 1నుండి 5వరకు శ్రీసాయి చైతన్య పాఠశాల, 6 నుండి ఇంటర్ వరకు పాలేరు నవోదయ చదివిచ చదువుతో పాటు ఎన్‌సిసి చేరి బి సర్టిపికెట్టు సాధించడంతో ఎంబిబిఎస్ సీటు సంపాదించడం, చిన్న కుటుంబంలో పుట్టి పట్టుదలతో చదివి ఎంబిబిఎస్‌లో సీటు సంపాదించుకోవడం నరసింహారావుపేట, అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాలలో బంధువులు, స్నేహితులు సంతోషాన్ని తెలిపారు. తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, గోపాలపేట పేట సర్పంచ్ గ్రామపెద్ద శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, పిఆర్‌టియు జిల్లా నాయకులు చింతా రాజు తల్లాడ పాఠశాల, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక సంఘం టీఎన్‌జీఓ

## జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్





కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

కల్లూరు తాలూకా యూనిట్ కార్యవర్గ సమావేశం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షులు అఫ్జల్ హసన్,



కార్యదర్శి సాగర్, వివిధ విభాగాలకు చెందిన జిల్లా నాయకుల సమక్షంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్ళిన కార్యవర్గ సభ్యుల స్థానంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కల్లూరు తాలూకా యూనిట్ నూతన ఉపాధ్యక్షులుగా వి. కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరి ఎం. ఛార్లెస్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా తిరుపతిరావు, ఇసి మెంబర్‌గా రంగారావు, ఇసి మెంబర్ శామ్యూల్ ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారిని జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆఫ్జల్ హాసన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల చిత్త శుద్ధితో పనిచేస్తున్న సంఘం ఒక్క టీఎన్‌జీఓ సంఘుమేనని, ఉద్యోగులందరూ సంఘు సభ్యత్వం తీసుకోవాలని, తాలూకా యూనిట్లను పటిష్ఠం చేసే దిశగా పనిచేస్తున్నామని దానిలో భాగంగా జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌ల సహకారంతో కల్లూరు, సత్తుపల్లి తాలూకా యూనిట్ కార్యాలయాల నిర్మాణం చేపడతామని వారి సహకారంతో నిర్మాణాలు పూర్తి చేయిస్తామని అన్నారు. వారికి ఉద్యోగులు సహకరించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్‌కె. అఫ్జల్, కార్యదర్శి సాగర్‌లు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి, నందగిరి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రవి, జిల్లా కోశాధికారి భాగం పవన్, జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి స్వప్న, వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మెడికల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీను, పురుషోత్తం రెడ్డి, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు బాబా, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# రబీకి రెడీ అయిన రైతులు

కల్లూరు, నవంబర్ 29, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని రబీ పంటకు రైతులు రెడీ అయ్యారు. కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం, పాయ్‌పూర్, వాచ్యానాయక్ తండా, లింగాల, రఘునాథగూడెం, ఎర్రబోయినపల్లి తదితర గ్రామాలలో ఖరీఫ్ వరి పంట కోతలు పూర్తయినందున రబీ వరి పంటకు రైతులు సిద్ధమయ్యారు. ఆయా గ్రామాలలో సుమారు 2000 మంది రైతులు ఇప్పటికే తక్కువ కాలంలో వచ్చే వరి వంగడాలను ఎంటియు 1010, కెఎంఎం 118 వరి విత్తనాలను నార్లు చల్లారు.




# బస్వాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పిటిసి



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 29

మండలంలోని బస్వాపురంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణతో కలసి జడ్పిటిసి దిరిశాల ప్రవీట ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ధాన్యాన్ని ఆరబెట్టి నిబంధనల ప్రకారం కేంద్రానికి తీసుకరావాన్నారు. రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, తెరాస జోనల చైర్మన్ దిరిశాల దాసురావు, ఎఈఓ నాగేశ్వరరావు, రైతు సమన్వయకర్త చాకర్లమూడి కృష్టారావు, తెరాస గ్రామ అధ్యక్షులు సైదురెడ్డి, సెక్రటరీ నరసింహారావు, బిసి నాయకులు గోపిశెట్ట వెంకటేశ్వర్లు, రైతులు సూరంపల్లి బాబురావు, వెంకటరెడ్డి దొబ్బల నరసింహారావు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడాలన్నదే కెసిఆర్ లక్ష్యం



తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 29

తెలంగాణాను ఆకలి లేని అన్నపూర్ణ రాష్ట్రంగా తయారుచేసి రైతును రాజుగా చూడాలన్నదే కెసిఆర్ లక్ష్యమని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలో పలు చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ ఫలాలను పకడ్బందీగా ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస మాత్రమేనని చెప్పారు. బిల్లుపాడు, అన్నారుగూడెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతు సంక్షేమం కోసం కెసిఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని గుర్తు చేసారు. కేంద్రం నుండి ఎలాంటి ఆర్థిక సాయం లేకపోయినా రైతు పథకానలు యధావిదిగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డం వీరమోహనరెడ్డి, వైరా మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బిల్లుపాడు ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం, మేడ నరసింహారావు, వేమ శ్రీనివాసరావు, పాకాలపాటి వీరబద్రరావు, దమ్మాలపాటి బాబు, మేడ మోహనరావు, జక్కంపూడి నాగేశ్వరరావు, దివ్వెల కృష్ణమూర్తి, నల్లగట్ల నగేష్,యలమర్తి కుటుంబరావు, నాయకులు చిన్ని శ్రీనివాసరావు, మారెళ్ల దేవేందర్‌రావు, దుగ్గినేని సత్యనారాయణ, ఎఈఓ త్రివేణి నాగుల్‌మీరా పాల్గొన్నారు

# శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త



లయన్ దారా కృష్ణారావు జన్మదినం సందర్భంగా అభయా లయన్స్ క్లబ్ ఆఫ్ వియం. బంజర్ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమ్రంలో లయన్ చలమాల నరసింహారావు, లయన్ చలమాల సంధ్యారాణి, లయన్ కాపు హరిబాబు, అనుమోలు సాంబశివరావు, యాదగిరి, బెల్లంకొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఐ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*ముదిగొండ,నవంబర్ 28, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ముదిగొండ మచ్చ వీరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల వాల్‌పోస్టర్‌ని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పోనుకుల సుధాకర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలకు దేశంలోని 29రాష్ట్రాల నుండి 800లకు పైగా విద్యార్థి ప్రతినిధులు హాజరౌతున్నారని, ఈ మహాసభలో 4రోజుల పాటు దేశంలోని విద్య, ఉపాధి ఇతర రంగాల గురించి లోతైన చర్చ జరుపనున్నారన్నారు. విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మౌలిక సదుపాయాలు, ప్రొపెసర్ల



కొరత, ప్రభుత్వ యూనివర్సిటీల పరిస్థితి పైన భవిష్యత్తు ఉద్యమాన్ని కార్యచరణ రూపొందిస్తారు. ఈ మహాసభల సందర్భంగా విద్యార్థులతో భారీ బహిరంగ సభను ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. దీనికి ముఖ్య అతిథిగా త్రిపుర రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరౌతారు. కావున విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేయవల్సిందిగా పిలిపిస్తున్నాము. ఈ మహాసభలకు విద్యార్థులు, యువకులు, మేధావులు, ప్రొఫెసర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ భాగ్యశ్రీ, ఎస్ఎఫ్ఐ ముదిగొండ మండల నాయకులు, మండల అధ్యక్షుడు పూరిమెట్ల సాయిరాం, పావని, సునీత, నవ్య, స్వాతి, భవాని, వెంకట్, రోహిత్, ఉదయ్, బలంతు సాయితేజ, మునుగంటి సాయి, వినయ్, ఆనంద, గౌతమ్, ప్రశాంత్, రవీందర్, సాయి ప్రదీప్, బంక శ్రీచరణ్, మహేష్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

తెలంగాణలో ఉన్న వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలోచేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వడ్డెర సంఘం పిలుపుమేరకు వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలని, రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగాదుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం ముందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు మాట్లాడుతూ .. గతంలో వడ్డెరకులంతో పాటు లంబాడీ, ఎరుకల, యానాది తదితర కులాలను బి నోటిఫైడ్ ట్రైబ్ కింద గుర్తించారని 1976లో అప్పటి ప్రభుత్వం అనంతరామం కమీషన్



ద్వారా లంబాడీ, ఎరుకుల, యానాది కులాలను ఎస్టీ జాబితాలో చేర్చి వడ్డెర కులాన్ని మాత్రం బీసీ జాబితాలో చేర్చి అన్యాయం చేశారని, అప్పటి నుండి వడ్డెర కులానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. దేశంలో 16 రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీలుగా వడ్డెర కులస్తులు ఉమ్మడి రాష్ట్రంలో బీసీలుగానే ఉండిపోయారని, వడ్డెర కులానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వడ్డెర కులస్థులను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు, రాష్ట్రపతికి పంపించారని, ఆయన మరణంతో ఆ బిల్లు పెండింగ్‌లో ఉండిపోయిందని, ఆ బిల్లును పునఃపరిశీలించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డెర కులాన్ని బీసీ జాబితా నుండి ఎస్సీలోకి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఉప్పు ప్రసాద్, దండుగుల లక్ష్మణ్, బండారి వెంకటరావు, బత్తుల నాగరాజు, ఉప్పు రాధాకృష్ణ, బత్తుల శోభన్, బత్తుల సాయిబాబు, తల్లపు అప్పారావు, వేముల భార్గవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అఖిలభారత రైతుకూలీ సంఘం కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

డిశంబర్ 14న కొత్తగూడెంలో జరిగే అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకులు సాయన్న కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలకు చెందిన వాల్‌పోస్టర్‌లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వకపోగా 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రామచంద్రునిపేట గ్రామానికి చెందిన గిరిజనులకు చెందిన భూములకు అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇవ్వడం అన్యాయమైన చర్య అని ఆయన విమర్శించారు. రామచంద్రునిపేట గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు ఆంధ్రప్రదేశ్‌లోని ఎటపాక మండలంలో గత 30 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారని, అట్టి




భూమిపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అటవీశాఖ అధికారులు గిరిజన రైతులకు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన ఖండించారు. కొత్తగూడెంలో జరిగే కౌన్సిల్ సమావేశాలకు రైతు కూలీ నాయకులు కూలీలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కల్లూరి శంకర్, కల్లూరి వెంకటేష్, సోంది చెంచమ్మ, పాయం సాయిరాం, కల్లూరి కామయ్య, కారం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తాళ్ళగొమ్మూరు పంచాయతీ నూతన కమిటీ ఎన్నిక

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం సోమవారం కోయగూడెం గ్రామ పంచాయతీ తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీ యువజన కమిటీలు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చల్లా అనిల్, దాసరి విజయ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల యూత్ ఇంచార్జ్ హర్షనాయుడు పాల్గొని యువత పార్టీలో క్రియాశీల పాత్ర పోషించాలని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించాలని, ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కమిటీలకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, జనరల్ సెక్రెటరీ ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు సారపాక సోము,



లక్ష్మీచైతన్యరెడ్డి, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, తాళ్ళగొమ్మురు సర్పంచ్ కొయ్యల పుల్లారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సొసైటీ మాజీ అధ్యక్షుడు యోగానందరావు మృతి

*నేలకొండపల్లి, నవంబర్ 28 ప్రభాతవార్త:*



భక్తరామదాసు కోపరేటివ్ హౌజింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు కనమర్లపూడి యోగానందరావు (70) సోమవారం

నేలకొండపల్లి లోని స్వగృహం నందు మృతి చెందారు. మృతుడు యోగానందరావు గత కొంతకాలంగా తీవ్ర అనార్యోగంతో భాదపడుతున్నారు. మృతుడు కనమర్లపూడి యోగానందరావుకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్తా రమేష్, కార్యదర్శి అప్పన ధనుంజయరావు, స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయపూడి నాగేశ్వరరావు, వంగవేటి నాగేశ్వరరావు, కొత్తా జనార్దనరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, కందిమళ్ళ హరిబాబు, మందడపు మురళీకృష్ణ, రాయపూడి శ్రీనివాసరావు, కనమర్లపూడి నాగేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, పలువురు వ్యాపార ప్రముఖులు మృతుడు కనమర్లపూడి యోగానందరావు మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు సంతాపం తెలిపారు.

## బాక్సింగ్‌లో జాతీయస్థాయి పోటీలకు మానస ఎంపిక



*కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 28 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన 6వ ఉమెన్ ఎలైట్ బాక్సింగ్ పోటీల్లో కొత్తగూడెంకు చెందిన మాసన బంగారు పతకం సాధించారు. దీంతోపాటు మద్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని సాధించారు. ఈ సందర్భంగా స్టేట్ బాక్సింగ్ సెక్రటరీ రవీందర్, వైస్ ప్రెసిడెంట్ యల్లయ్య, మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా సెక్రటరీ రమేష్, కోచ్ సత్యబాబులు అభినందించారు.

## రిటైర్డ్ అధికారి మృతికి సంతాపం



*కొత్తగూడెం, నవంబర్ 28 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో వివిధ ఏరియాల్లో, వివిధ హోదాల్లో పర్సనల్ అధికారిగా పనిచేసి యాజమాన్య, ఉద్యోగులు, యూనియన్ నాయకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని సర్వీస్ చివరి దశలో జీఎం పర్సనల్‌గా పదవీ విరమణ పొందిన కొండవీటి బాబు సత్యసాగర్ మృతికి హెడ్డాఫీస్‌లో అధికారులు నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ జీఎంలు బసవయ్య, ఆనందరావు, ఏజీఎం కవితా, ఆంతోటి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# గిరిజనుల జీవనభృతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

## -ఐటీడీఏ పీఓ గౌతం పోట్రూ

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల్లోని ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, గిరిజన విద్యార్థుల కొరకు అలాగే వారికి వైద్యం పరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ తమిళనాడు నుంచి వచ్చిన బృందానికి తెలియజేశారు. మంగళవారం తన చాంబర్లో తమిళనాడు వచ్చిన బృందం ఐటిడిఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వారి కోసం తీసుకుంటున్న అనేక రకాల సౌకర్యాలపై రీసెర్చ్ చేయడానికి వచ్చిన బృందంతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటిడిఏ ద్వారా గిరిజనుల కుటుంబాలు, వారి పిల్లల యొక్క విద్యాభ్యాసం, పైచదువులు చదవడానికి అనేక రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు వైద్యం పరంగా గిరిజన కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అలాగే మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించామని, అలాగే గిరిజనులు అడవిలో సేకరించే అటవీ ఫలాలను మధ్య దళారులు దోచుకోకుండా వారు నేరుగా జీసిసి ద్వారా ఏర్పాటు చేసిన డిఆర్ డిపోలలో అమ్ముకోవడానికి అవకావం కల్పించి వారి జీవనభృతికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. అనంతరం తమిళనాడు నుండి వచ్చిన ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ అన్న దొరై మాట్లాడుతూ.. ఇక్కడ ఐటీడీఏ ద్వాఆర గిరిజనుల కొరకు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను మా రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు ప్రవేశపెట్టి వారి యొక్క స్వయం ఉపాధి, జీవనభృతి పెంపొందించుకోవడానికి కల్పించడానికి కృషి చేస్తామని ఇక్కడ గిరిజనుల కొరకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, విద్యార్థుల చదువు కొరకు చూపెడుతున్న ప్రతి అంశాన్ని సోమవారం రోజు రాత్రి రేగుబల్లి ఆశ్రమం పాఠశాలని సందర్శించామని, ఈ ఎం ఆర్ఎస్‌సిఓఈ పాఠశాలను కూడా సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకొని వారికి కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాల గురించి అడిగినప్పుడు విద్యార్థులు చాలా సంతృప్తి కరంగా సమాధానం ఇచ్చారని ఈ యొక్క అంశాలను తప్పనిసరిగా మా రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధి కొరకు తప్పనిసరిగా అమలు చేస్తామని ఆయన పిఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్‌బాబు, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, తమిళనాడు నుంచి వచ్చిన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళా లు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# భద్రాద్రిలో ఘనంగా శ్రీతూము లక్ష్మీనర్సింహాదాసు జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం శ్రీరాజా తూములక్ష్మీనరసింహదాసు 232వ జయంతి వేడుకలు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ,వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగాయి.మొదటగా ఉదయం 7.30 నిమిషాలకు శ్రీదాసు గారి చిత్రపటంతో మంగళవాయిద్య, వేదపఠన, భజన కీర్తనలతో భద్రగిరి ప్రదక్షిణం, 8.30 గంటలకు శ్రీదాసు శోభామూర్తికి ప్రత్యేక పూజ, శ్రీరామానుగ్రహ సమర్పణము, ప్రసాద వినియోగం, 9.30 గంటలకు భజనామృతం -అవధూతేంద్ర మండలి, ముత్తారం శ్రీవనం సూర్యప్రకాస్ బృందం వారిచే నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 4 గంటలకు శ్రీదాసు సేవా వైభవంపై ప్రవచనము శ్రీమాన్ వి.వి.వరప్రసాద్, మధిర వారిచే, 4.40 గంటల నుండి 8.40 గంటల వరకు సంగీతోత్సవము శ్రీమాన్ వాద్రేవు శ్రీనివాసరావు బృందం చెన్నై వారిచే ఘనంగా జరిపారు. అనంతరం 8.45 గంటలకు కృతజ్ఞతా సమర్పణము, మంగళహారతి, ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీతూములక్ష్మీనరసింహాస్వామి వారి వారసులు, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.





# కొత్త జిల్లాల్లో పామాయిల్ సాగు సంతృప్తికరం

## మొక్కల విషయంలో అంత ర్రాష్ట్ర సర్దుబాట్లు అనివార్యం

## ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఎంపికైన అనేక జిల్లాల్లో పామాయిల్ సాగుపట్ల రైతాంగం శ్రద్ధ చూపిస్తున్నారని నూనెగింజల సమాఖ్య చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అశ్వారావుపేటలో ఆయన మంగళవారం ఇదే విషయంమీద ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రత్యేకించి జనగామ, తొర్రూరు, యాదాద్రి జిల్లాల్లో 18వేల ఎకరాలకు పైగా విస్తరించబోతున్నామని, అయితే ఈ జిల్లాల్లో సాగుపట్ల ఆసక్తి కరవవుతున్నదని, ఆ నేపథ్యంలో ఇక్కడి నర్సరీల్లో పెరుగుతున్న పామాయిల్ సీడ్‌లింగ్స్‌ని ఈఒక్క కారణంతోనే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరించారు. ఇక్కడ పెంచిన మొక్కలు మిగిలిపోతున్నాయనడంలో నిజం లేదన్నారు. ఐతే ఆయా జిల్లాల్లో ప్రస్తుతానికి రైతులు డ్రిప్ అమర్చుకునేందుకు వారికి సమయం ఉన్నందున, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొక్కలు అత్యవస రమైనందున, తాత్కాలికంగా సర్దుబాట్లు చేస్తున్నామన్నారు. అంటే ఇప్పటి కిప్పుడు కొత్తగూడెం- భద్రాద్రి జిల్లాల పరిధిలోనికి జనగామ పరిసరాల నర్సరీల్లోని మొక్కలను అధికారికంగా సమకూర్చి, ఈవిధంగా పాలనాపరమైన ఎడ్జస్ట్‌మెంట్లు చేస్తున్నామని కృష్ణారెడ్డి తెలిపారు. చాలా బాగం ఇందులో ఫుల్‌కాస్ట్‌కి సరఫరా చేస్తున్నామని కూడా ఆయన చెప్పారు. అక్కడినుంచి ఇంచుమించుగా 1100 ఎకరాలకు సరిపడ సీడ్‌లింగ్స్‌ని ఇక్కడికి తెప్పించి రైతులకు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు. ఐతే మొన్న స్థానిక రైతులకు పట్టుబడ్డ మొక్కల విషయంలో మాత్రం తాము చూస్తూ ఊరుకోబోమని, రేగళ్ళపాడు నర్సరీకి చెందిన ఒక ఉద్యోగితో.., జనగామ నర్సరీలోని మరొకరు కుమ్మక్కయి ఈ తతంగం నడిపారని, దీనిపై తాము పోలీస్ ఫిర్యాదు కూడా చేసినట్లు పునరుద్ఘటించారు. పట్టుబడ్డ లారీని కూడా ఆ పోలీస్‌లు స్వాధీనపరచుకున్నారని, ఇలాంటి అక్రమాలను ఫెడరేషన్ అంగీకరించదన్నారు. నిరంతర నిఘాని కూడా కొనసాగిస్తున్నామని చైర్మెన్ వెల్లడించారు. గుర్రాలచెర్వు గ్రామ పరిధిలోని చాలా పామాయిల్‌తోటలకు సరయిన దారి లేదని.., ఎఫ్‌ఎఫ్‌బిని ఫ్యాక్టరీకి రవాణా చేసే సమయంలో వారు నానా అవస్థలు పడుతున్నారని, రైతాంగం తమ దృష్టికి తీసుకువచ్చినందున, ఈ సమస్య పరిష్కారానికి కూడా దృష్టి సారించినట్లు కంచర్ల తెలిపారు. ఈయన వెంట అశ్వారావుపేట డివిజనల్ మేనేజర్ ఆకుల.బాలకృష్ణ, అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555